ఆంధ్రభూమి

# సినిమా పత్రిక



## అభిప్రాయ సేకరణ

### పాఠకులకు మంచి బహుమతులు

పాఠకులు చదువుకోడానికి బొమ్మలు చూసుకోడానికి కూడా సౌకర్యంగా వుండాలని సినిమా పత్రికను 1/4 డెమ్మీ సైజులో ప్రారంభించాము. ఆరంభం నుండి పరిశ్రమ నుంచి పాఠకుల నుంచి మంచి ఆదరణ లభించింది.

అయితే మా ఏజెంట్లు, శ్రేయోభిలాషులు 1/2 డెమ్మీలో వుంటే పాఠకులను మరింత బాగా ఆకర్షిస్తుందని సలహా యిస్తున్నారు.

నిజం చెప్పాలంటే మిగతా సినిమా వారపత్రికల కంటే ఆంధ్రభూమి సినిమా పత్రిక పేజీలు ఎక్కువ. కలర్ ఫొటోలు ఎక్కువ. ప్రింటింగ్, గెటప్ మొదలైనవన్నీ వ్యయ ప్రయాసలతో కూడినవే. అయినా పాఠకుల సౌకర్యం కోసం అదే సైజులో ప్రచురణ కొనసాగిస్తున్నాము.

పాఠకుల అభిరుచులకు అనుగుణంగా ప్రయోగాత్మకంగా ఇటీవల కొన్ని మార్పులూ చేర్పులూ చెయ్యడం గమనించే వుంటారు.

ఈ విషయంపై పాఠకుల అభిప్రాయ సేకరణ చెయ్యాలని నిశ్చయించాము.

పాఠకులు ఈ క్రింది కూపన్ పూర్తిచేసి అభిప్రాయాలు తెలియజేసి పత్రికను మీకు నచ్చినట్టుగా తీర్చి దిద్దడంలో సహకరించగలరని మనవి.

నెంబరు [ ]

1. సైజు బాగుంది/ఫరవాలేదు/మార్చాలి.
2. గెటప్ బాగుంది/ఫరవాలేదు/మార్చాలి
3. పత్రిక మొత్తం ఇదే సైజులో వుంచి కవర్ పేజీ, లోపల కలర్ పేజీ పొడవుగా వుంటే చాలు/చాలదు
4. మాటర్ తగ్గించి బొమ్మలు ఎక్కువ వెయ్యాలా? అవును/అవసరం లేదు
5. బొమ్మలు తగ్గించి మాటర్ పెంచాలా? అవును/అవసరం లేదు
6. వెల తగ్గించాలి అవసరంలేదు
7. సినిమా పత్రిక ఇంకా ఎలా వుంటే బాగుంటుందనుకుంటున్నారు?

పేరు.....................................................................

అడ్రసు.....................................................................

మిగతా సినిమా వారపత్రికలతో పోల్చుకుంటూ—ఇందులో మీకు నచ్చిన అంశాలు వుంచి నచ్చనివి కొట్టివెయ్యండి.

**మాకు వచ్చిన కూపన్‌లపై వరసగా నెంబర్లు వేస్తాము. ఈ నెంబర్లు లాటరీ పద్ధతిలో తీసి, ఈ అభిప్రాయ సేకరణలో పాల్గొన్న పాఠకులకు మూడు మంచి బహుమతులను ఇస్తాము.**

ఎడిటర్
పబ్లిషర్
టి. చంద్రశేఖరరెడ్డి

❋

డెప్యూటీ ఎడిటర్
సి. కనకాంబరరాజు

❋

చీఫ్ రిపోర్టర్
మోహన్ కుమార్

అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
పి. శేషగిరిరావు

సర్క్యులేషన్ మేనేజర్
ఎ. వి. యస్. నరసింహారావు

ఆంధ్రభూమి
సినిమా పత్రిక
పోస్టు ద్వారా
సంవత్సర చందా రు. 67.00
ఆరు నెలలకు రు. 33.80.

అడ్రసు
36, సరోజినిదేవి రోడ్డు
సికిందరాబాదు 500 003
ఫోన్ : 76346

మద్రాసు ఆఫీసు
46, హబిబుల్లారోడ్డు
టి. నగర్, మద్రాసు 600017

విజయవాడ ఆఫీసు
28_6_2 కాంగ్రెస్ ఆఫీసురోడ్డు
విజయవాడ 520002
ఫోన్ : 63585



ఆంధ్రభూమి
# సినిమా పత్రిక

సంపుటి 1 15-5-1982 సంచిక 21


## జాతీయ సినిమా పరిశ్రమ!

జాతీయం చేసిన పరిశ్రమల తీరుతెన్నులు చూస్తుంటే సినిమా పరిశ్రమను జాతీయం చెయ్యడం దండగనే అనిపిస్తుంది.

సినిమా పరిశ్రమ జాతీయం చెయ్యడం అనే విషయంపై సినిమానటుడు కృష్ణ ఇటీవల వెలిబుచ్చిన అభిప్రాయాలు గమనించ తగ్గవే.

'ప్రభుత్వంతో సంబంధం లేదు గనక ఈ మాత్రం మంచి సినిమాలయినా చూడగల్గుతున్నాం. జాతీయం చేస్తే మనకు మిగిలేవి కధాచిత్రాలు కాదు, డాకుమెంటరీలు మాత్రమే' అన్నారు ఫిలిం పరిశ్రమకు చెందిన ఒక ప్రముఖవ్యక్తి.

మిగతా పరిశ్రమలను జాతీయం చెయ్యడంవేరు. ఫిలిం పరిశ్రమను జాతీయం చెయ్యడం వేరు.

స్టార్ సిస్టమ్ మీద నడుస్తున్న పరిశ్రమ సినిమా పరిశ్రమ. జాతీయం చేసినప్పుడు— ప్రభుత్వం నిర్మాణం చేపట్టవచ్చునేగాని, నటీనటులను శాసించలేదు.

నటీనటులు తీసుకునే పారితోషికంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ ఒక సూచన చేశారు. ఈ పారితోషికం ఒక హద్దు దాటకుండా వుంటే మంచిదని ఆయన సలహా.

సినిమా పరిశ్రమ ప్రయివేటు రంగంగా వున్నంతకాలం ఈ సలహా ఆచరణీయమైందిగా కనిపించదు. ఈ పరిశ్రమలో డబ్బు నల్లగా మారినంతగా మరి ఏ యితర పరిశ్రమలోనూ మారదు. అటువంటప్పుడు పారితోషికంపై సీలింగ్ ఎలా కుదురుతుంది?

ఈ సీలింగ్ అనేది చాలా వ్యక్తిగత విషయం. పరిశ్రమ భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని అనుసరించతగ్గదే అయినప్పటికీ ఎవరూ ఒప్పుకోరు.

అందుకు కారణాలు చాలా వున్నాయి. గ్లామర్‌పై ఆధారపడిన ఆదాయం ఇది. ప్రేక్షకులలో క్రేజ్ ఉన్నంతకాలం, గ్లామర్ వున్నంతకాలం ఈ సంపాదన వుంటుంది. దీపం వుండగానేకదా ఇల్లు చక్కబెట్టుకునేది!

జాతీయం చేస్తే బాగుపడేది సాంకేతిక నిపుణులు, చిన్న చిన్న పనివాళ్ళు, సిబ్బంది! సినిమా పరిశ్రమలో వీరి సంఖ్యే ఎక్కువ

పరిశ్రమలో అతినికృష్టంగా జీవిస్తున్న అసంఖ్యాకమైన ఈ కార్మిక వర్గం సంక్షేమం కోసం సినిమా పరిశ్రమను జాతీయం చేస్తేనే బాగుంటుంది అనిపిస్తుంది. కాని, అది సాధ్యమేనా? అని!

టి. చంద్రశేఖరరెడ్డి

# ఈ వారం విశేషాలు

ముఖచిత్రం : ఎన్టీఆర్ 'జస్టిస్ చౌదరి'

సినీ 'మా' అందాలు : లక్ష్మీకళ




❋ ఏకలవ్య అవుట్ డోర్ విశేషాలు

6





❋ రాజకీయాల్లో ప్రవేశించాలని ఆలోచన నాకు లేదు —విజయచందర్

15





❋ తెలుగులో నటించడమే నాకు యిష్టం —రాధిక

23





❋ అవార్డు చిత్రాలకైన ఖర్చంతా సబ్సిడీగా యివ్వాలి

—దాసరి నారాయణరావు

29

❋ ప్రేక్షకులను ఆకర్షించేది ఉత్తమ ఛాయాగ్రహణం —వి. ఎస్. ఆర్ స్వామి 20

❋ ఆటోగ్రాఫ్‌లు-అభిమానులు 36

❋ కొత్తసినిమా 'శుభలేఖ' 44


## వచ్చేవారం



❋ చేతిలో చిత్రాలు లేవని ఏనాడూ బాధపడలేదు —రంగనాథ్



❋ కె. ఆర్. విజయ క్లోజప్

❋ కామెడీ దర్శకుడనే ఇమేజ్ నాకొచ్చేసింది —రేలంగి నరసింహారావు

గురు భక్తికి ఉపమానంగా మనం వాడుకొనే పేరు ఏకలవ్యుడే. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకలవ్యుడి విలువిద్యా నైపుణ్యం. గురువు కాని గురువు స్వార్థంతో అడిగినా తల ఒగ్గి బొటనవేలు దానం చేసిన అసమాన్య గురుభక్తి మరో పాత్రలో మనకు కనిపించదు.

కనిపించిన గురువు ద్రోణాచార్యులు వారినే గురువుగా సేవిస్తూ. తన శిష్యరికానికి తగవని ద్రోణాచార్యుడు వెలివేసినా ఆయన తన సర్వస్వంగా పూజిస్తూ విలువిద్యలో తనకు దీటయిన వాడెవరూ లేరని నిరూపించుకున్నాడు. అతని కీర్తి నేల నాలుగు చెరువులా ప్రాకిపోయింది. విషయాన్ని తెలుసుకున్న ద్రోణుడు తన ప్రియ శిష్యుడు అర్జునుడి కోసం కుతంత్రంతో హిరణ్యపురం పొలిమేరలో విడిది చేస్తాడు.



కృష్ణ 'ఏకలవ్య.

## నేను నీకు గురువునా ?

అది తెలుసుకున్న ఏకలవ్యుడు సపరివారంతో వెళ్ళి గురువుగారికి ప్రణమిల్లి సాదరంగా తన గూడానికి ఆహ్వానిస్తాడు. గూడానికి విచ్చేసిన గురువుల ముందు తన విలువిద్యానైపుణ్యాన్ని ప్రదర్శించి ఘనంగా సత్కరించి పూజిస్తాడు.

ఏకలవ్యుడి గురుభక్తి పరాయణతకు పరవశించిపోయిన ద్రోణుడు "విల్లు ఎలాపట్టుకోవాలో కూడా నేర్పించని నన్ను గురుదేవా! గురుదేవా! అంటూ మాటిమాటికీ అంటూవుంటే నీ మితిమీరిన మంచితనానికి నా హృదయంలో చెప్పలేని అలజడి చెలరేగుతుంది" అన్నాడు ఆప్యాయంగా.




"అంత మాటనకండి గురుదేవా.... మీ కృపాకటాక్షంతోనే నేనింత వాణ్ణయ్యాను" ఏకలవ్యుడి ఆ మాటలు ద్రోణుకి గుండెల్లో సూటిగా దూసుకుపోయాయి గొంతు తడబడుతుండగా.

"నా కృపా కటాక్షంతోనా ? అక్కడ హస్తినాపురంలో నేను ఇక్కడ అడివిలో నువ్వు ఎలా సంభవం ?" అన్నాడు ఎంతో ఆశ్చర్యపోతూ.

## ద్రోణ మందిరంలో దివ్య స్వరూపం

"భక్తుడి ఆకాంక్షను భగవంతుడు సమక్షంలోవుండే తీరుస్తున్నాడా ? మీ రెక్కడుంటేనేం ? నేను మట్టితో మలచుకున్న మీ మూర్తే నాకు స్ఫూర్తిని ప్రసాదించి నన్నింతటి వాణ్ణి చేసింది నేను గుడికట్టి పూజించుకునే నా గురుదేవుని మీరే ఒక్కసారి కళ్ళారా చూడండి" అంటూ సవినయంగా వెళ్ళి తను ఏళ్ళతరబడి పూజించుకుంటున్న ఆ గురుదేవుల దివ్య స్వరూపం చూపించడానికివెళ్ళి ద్రోణ మందిరం తలుపు తెరిచాడు.

అంతే ఆ ఆలయంలోని వ్య విగ్రహాన్ని తిలకించిన ద్రోణాచార్యుల నయనాలు ఆశ్చర్యంతో విప్పారాయి. ఆ పారవశ్యంతోనే ఏకలవ్యుని అసమానమయినగురు భక్తికి మెచ్చి.

"ఏకలవ్యా! శారదాదేవి అనుగ్రహంవల్లే నీ వింతటి వాడివయ్యావు" అంటూ హృదయపూర్వకంగా మెచ్చుకున్నాడు, ఆశీర్వదించాడు.

## శిష్యుడ్ని ఆశీర్వదించిన గురువు

ఒకప్పుడు తనని తనచెంత చేరనివ్వని ద్రోణాచార్యులవారే స్వయంగా, హృదయపూర్వకంగా ఆశీర్వదించి, శిష్యుడిలా భావించినందుకు ఏకలవ్యుని హృదయం ఉప్పొంగి పరవళ్లువేసింది. తన జన్మ ధన్యమయిందనుకున్నాడు. భక్తి పారవశ్యంతో తన్మయుడవుతూ.

"గురుదేవా! ఇప్పుడు నా విద్యకు సార్థకత చేకూరింది. నా జీవితానికే పరమార్థం సిద్ధించింది. గురు దక్షిణగా మీకేం కావాలో



కృష్ణ, సుధాకర్, గుమ్మడి 'ఏకలవ్య'

సెలవివ్వండి" అంటూ భక్తాంజలితో ప్రణమిల్లాడు అమాయక ఏకలవ్యుడు.

ఇంతటి కల్మషంలేని భక్తిని ప్రదర్శించే తన శిష్యుడు ఏకలవ్యుణ్ణి ఎటువంటి జాలి, దయ లేకుండా స్వార్థచింతనతో ఆ ద్రోణుడు ఎటువంటి గురుదక్షిణ చెల్లించమన్నాడో జగమెరిగిందే కదా!

ద్రోణాచార్యులుగా గుమ్మడి, ఏకలవ్యుగా కృష్ణ నటించిన హృదయాన్ని కదిలించే ఈ దృశ్యం కౌముది పిక్చర్స్ 'ఏకలవ్య' వర్ణచిత్రంలోనిది.


### కన్నులపండుగగా చిత్ర నిర్మాణం

విజయారెడ్డి దర్శకత్వంలో యం. యస్. రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం కన్నులపండువగా ముస్తాబవుతోంది.

శ్రీకృష్ణుడుగా మురళీమోహన్, అర్జునుడుగా శరత్‌బాబు, అశ్వత్థామగా సుధాకర్, భీష్ముడిగా నోమయాజులు, ద్రుపదుడిగా గిరిబాబు, ధుర్యోధనుడుగా ప్రసాద్‌బాబు, ధర్మరాజుగా హరిబాబు, చిన్నాగా మాడా, చెన్నుదొరగా నూతన్ ప్రసాద్, రంగగా మాస్టర్ వెంకటేశ్వర్లు, గౌరిగా జయప్రద, రాజనర్తకిగా కవిత, లలితాంబగా కృష్ణకుమారి, కృపీదేవిగా ఆదోని లక్ష్మి, కావేరిగా కృష్ణవేణి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి పాటలు, పద్యాలు: మల్లెమాల, మాటలు: కొండవీటి వెంకటకవి, అప్పలాచార్య, సంగీతం: కె.వి. మహదేవన్, కెమెరా: యస్. యస్. రావ్, కళ: భాస్కరరాజు, నృత్యం: శేషు, కూర్పు: మార్తాండ్.

—వేణు

* * *




### నేను వస్తాను

మా ఊరి థియేటర్‌లో ... మా ఫ్రెండ్స్ చూస్తున్నాం. హాలంతా పూర్తిగా నిండిపోయింది.

చిత్రం క్లైమాక్స్ సీన్. ప్రేక్షకులంతా శ్రద్ధగా చూస్తున్నారు.

రాజేష్ (అక్కినేని) దేవీ (శ్రీదేవి)తో "ఈ లోకంలో అందరికీ తెలుసు మనం ప్రేమించుకున్నామని" అనే డైలాగు చివరలో "నిన్ను చేసుకుంటే ఈ లోకంలో నేనొక్కడ్నే చేసుకోవాలి, నిన్ను చేసుకోడానికి ఏ ఒక్కరూ ముందుకు రాదు" అని అంటాడు.


వెంటనే మా స్నేహితుడొకడు లేచి "నేను వస్తాను" అని అక్కినేని స్థాయిలో గట్టిగా అన్నాడు.

అంతే. హాలంతా నవ్వులతో నిండిపోయింది.

—షేక్‌బాషా (పొన్నూరు)




*



## ప్రముఖ దర్శకుడుగా పరిశ్రమ గుర్తించిన కోదండరామిరెడ్డి

సంధ్య చిత్రంద్వారా ప్రేక్షకులకు దర్శకుడుగా పరిచయం అయి ఇవాళ అగ్రశ్రేణి దర్శకులజాబితాలోకి చేరిపోయారుయువదర్శకుడు శ్రీ ఎ. కోదండరామిరెడ్డి. ఆయన దర్శకత్వం వహించగా విడుదలైనవి మూడే మూడు చిత్రాలు. ఒకటి 'సంధ్య', రెండు 'న్యాయం కావాలి', మూడవది 'కిరాయి రౌడీలు'. లో బడ్జెట్ లోతీసిన యీ మూడు చిత్రాలు విశేష విజయాన్ని సాధించడంతో కోదండరామిరెడ్డికి దర్శకుని పేరు ప్రతిష్ఠలు ఏర్పడ్డాయి. అగ్రశ్రేణి దర్శకుడుగా పరిశ్రమ ఆయన్ని గుర్తించింది. ఇవాళ సుమారు ఇరవై చిత్రాలకు దర్శకత్వం వహిస్తూ ఎంతో బిజీగా వున్నారాయన.

తన గురువులైన శ్రీయుతులు వి. మధుసూదనరావు, కె. రాఘవేంద్రరావులవద్ద దర్శకత్వపు శాఖలో ఎన్నో మెలకువలు గ్రహించడమే కాక, స్క్రిప్టు పెరఫెక్ట్‌గా లేనిదే, తనకు సంతృప్తికరంగాలేనిదే సెట్స్‌కి వెళ్ళకపోవడం కోదండరామిరెడ్డిలోగల మంచి లక్షణాలలో ముఖ్యమైనది. దర్శకుడు రాఘవేంద్రరావు వలెనే ఈ యువకునిలోకూడా క్రమశిక్షణ, పని మీద శ్రద్ధ వున్నాయి. అందువల్లనే కోదండరామిరెడ్డి అనతి కాలంలోనే దర్శకుడుగా యింత రాణింపు, గుర్తింపు తెచ్చుకోగలిగారు. గురువులు గర్వపడే శిష్యుడు కోదండరామిరెడ్డి వంటి ఉత్సాహవంతుల్ని, స్వీయప్రతిభావంతుల్ని పరిశ్రమ ఆహ్వానిస్తున్నది.

ఇపుడు ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రాలలో శ్రీ రాజ లక్ష్మీ ఆర్ట్ పిక్చర్స్ పతాకంపై మిద్దే రామారావు, శోభన్‌బాబు, లక్ష్మి, రాధలతో నిర్మిస్తున్న 'ప్రేమ మూర్తులు', భీమవరపు బుచ్చిరెడ్డి- అక్కినేని, జయసుధలతో నిర్మిస్తున్న 'గోపాలకృష్ణుడు', శోభన్‌బాబు, రాధలతో సమతా మూవీస్ పతాకంపై కె. ఛటర్జీ నిర్మిస్తున్న 'మిస్టర్ విజయ్' చిత్రాలు నిర్మాణం పూర్తిచేసుకున్నాయి. ఈ వరుస క్రమంలోనే ఆచిత్రాలు విడుదలవుతాయి.

## దూరదర్శిని

మోహన్‌కుమార్

## లక్ష్మి విశ్రాంతి నిలయం

దిక్కులేని వయసు మళ్ళిన మహిళలకోసం మన ప్రముఖ నటి శ్రీమతి లక్ష్మి పలువురి సహకారంతో 'విశ్రాంతి నిలయం' స్థాపించారు.

"ఈ విశ్రాంతి మూడేళ్ళ క్రిందటే ప్రారంభించాము. ఏ. వి. యం. వారు మాకు స్థలాన్ని



యిచ్చారు. మేము మొత్తం 130 మంది సభ్యులం. అంతా కలిసి యీ 'విశ్రాంతి'ని నిర్వహిస్తున్నాము" అన్నారు లక్ష్మి


అనాధలను ఆదుకోవడంలో లక్ష్మి ఎపుడూ ముందుంటారు. ఇటివరకు ఆమె అనాధ పిల్లల అభివృద్ధికి తోడ్పడ్డారు.

"మా సభ్యుల్లో వ్యవసాయం వున్న వారు బియ్యం ఉచితంగా యిస్తున్నారు. ఈ విశ్రాంతి నిర్వహణకోసం విరాళాలు వసూలు చేస్తున్నాం. మనిషికి 1500 రూ॥లు చొప్పున వసూలు చేస్తున్నాం" అన్నారామె తిరిగి

ఈ 'విశ్రాంతి నిలయం లో మొత్తం 66 మంది అనాధమహిళలు వున్నారు. వారిలో 6 గురు భర్తలకు దూరమైనవారు కూడా వున్నారని లక్ష్మి తెలియజేశారు.

మన తారల్లో తక్కినవారు కూడా ముందుకివచ్చి లక్ష్మిలా యిలా విశాల హృదయంతో సాంఘిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటే ఎంత బాగుంటుంది?

# నటుడిగాప్రవేశించి నిర్మాతయిన మోహన్‌బాబు



'భక్త'గా పరిశ్రమలోకి ప్రవేశించి సహాయదర్శకుడిగా పలు చిత్రాలకు ప్రముఖ దర్శకులవద్ద పనిచేసిన మోహన్‌బాబుని, నటుడుగా మార్చింది శ్రీ దాసరి నారాయణరావు. తొలిరోజుల్లో దుష్ట పాత్రల్లోను, మలిరోజుల్లో శిష్ట పాత్రల్లోను పరిచయంచేసి, నటుడిగా పరిశ్రమలో మోహన్ బాబుని స్థిరపరచింది కూడా శ్రీ దాసరే! అయితే, మోహన్ బాబులో కృషి కూడా వుంది. ఏ వైవిధ్యం కలిగిన పాత్ర తనకు లభించినా దానికి న్యాయం చేకూరేలా కృషిచేసి నటించడం అతని ప్రత్యేకత.

మోహన్‌బాబు నాయకుడుగా నటించగా యిటీవలి కాలంలో వచ్చిన 'పాలు–నీళ్లు', 'కేటుగాడు', 'కిరాయి రౌడీలు', 'గృహప్రవేశం' చిత్రాలు అతని ఇమేజ్‌ను ఎంతగానో పెంచాయి. ఇవి శతదినోత్సవ చిత్రాలు కావడంతో హీరోగా అతని కెరీర్‌ని దృఢంగా నిలిపాయి.

తనను నటుడుగా, నాయకుడుగా మొదటినుంచీ ఎంతోప్రోత్సహిస్తూ వస్తున్న శ్రీదాసరినారాయణరావుకి తను ఎపుడూ రుణపడి వుంటానని మోహన్‌బాబు చెప్పడంలో అతని చిత్తశుద్ధికీ, విజ్ఞాయితీకి నిదర్శనంగా పేర్కొనవచ్చును. అంతేకాదు, శ్రీ నారాయణరావుతోపాటు, చక్కని వేషాలిచ్చి ఎంకరేజ్‌చేస్తున్న దర్శకుడు శ్రీ కె. రాఘవేంద్రరావుకి కూడా తాను కృతజ్ఞుడై వుంటానని కూడా అతను వెల్లడించాడు, ఇటీవల జరిగిన ఒక పత్రికా విలేకరుల సమావేశంలో..


మొదట్లో ఎంత దూకుడుగా, పెంకితనంగా వుండేవాడో– ఇపుడు అంత నెమ్మది, మంచితనం, సత్ప్రవర్తన అలవరచుకొని అందరిఅభిమానాన్ని పొందగలుగుతున్నాడు. ఇది అతని అభివృద్ధికి, భవిష్యత్తుకి బంగారు సోపానం.

పరిశ్రమలోని పెద్దలు, అభిమానులు, శ్రేయోభిలాషుల ఆశీస్సులతో ఇపుడు అతను శ్రీలక్ష్మి ప్రసన్న పతాకంపై "ప్రతిజ్ఞ" పేరుతో స్వంత చిత్ర నిర్మాణం ఆరంభించాడు. బోయిన సుబ్బారావు దర్శకత్వంలో ఆ చిత్రం షూటింగ్ ప్రస్తుతం తిరుపతి, ఆ పరిసర ప్రాంతాలలో జరుగుతున్నది.

సిన్సియారిటీతో చేసే ఏ ఎఫర్ట్ అయినా విజయం సాధిస్తుందనే నమ్మిక కలవాడు మోహన్‌బాబు. ఆ ప్రయత్నంలో అతను విజయం సాధించగలడని నమ్ముతున్నాము.

❋ ❋ ❋

'ఆంధ్రకేసరి' షూటింగ్‌లో విజయచందర్‌కి సూచనలిస్తున్న దర్శకుడు తిరుమలై



# మారిపోయిన ముఖాలు

1955లో 'ఆన్ ది వాటర్ ఫ్రంట్' 'ఏ స్ట్రీట్ కార్ నేమ్ డిసైర్' అనే రెండు గొప్ప చిత్రాలద్వారా సంచలనం సృష్టించేసిన బ్రాండో అపుడు చాలా అందంగావుండి అమ్మాయిలందరికీ అభిమాన నటుడియ్యేడు ఆ రోజుల్లో. తను పెళ్ళాడిన ముగ్గురు యువతులూ తనని అన్యాయం చేసారు బాబో అవి ఇప్పటికీ ఏడుస్తూనేవున్నాడు. 1970లో 'క్విమడా'కీ 1973లో 'దిగాడ్‌ఫాదర్'కి మధ్యకాలంలో బ్రాండో ముఖంలో విలనీషేప్ వచ్చేసి విపరీతంగా మారిపోయాడు. ఇక 'సూపర్ మాన్'లో వేసిన గెస్ట్‌వేషం సరే సరి. ఈ చిత్రం మూలంగా పోగొట్టుకున్న ఇమేజ్ 'దిలాస్ట్ ట్యాంగో ఇన్ పారిస్' అనే మరో భారీసినిమాద్వారా కాస్తంత దక్కించుకున్నాడు పాపం.



## మార్లిన్‌బ్రాండో

హాలివుడ్ చరిత్రలో నటులందరికన్న ఎక్కువయిన పారితోషికం తీసుకుని రికార్డు సృష్టించేడు. ఇపుడు 'తరిత' అనే ఓ 30 ఏళ్ళ వయ్యారితో వివాహిక జీవితాన్ని గడుపుతూ, తనమొదటి ముగ్గురి భార్యల అయిదుమంది సంతానాన్ని పోషిస్తూ మొన్ననే 53వ జన్మదినోత్సవం జరుపుకునేడు.

— మురళీధర్ ❋

## సినిమా పజిల్ నెం 9 ఫలితం

1 పొట్టేలు పున్నమ్మ శ్రీప్రియ 2. మరో సీతకధ- మిక్కిలినేని 3. గృహప్రవేశం- మోహన్‌బాబు 4. ఓ అమ్మకధ- నూతన్‌ప్రసాద్ 5. ప్రియ బాంధవి- రావికొండలరావు.

సినిమా పజిల్ నెం. 9 కి ఆల్ కరెక్ట్‌గా రాసినవారు 13 మంది బహుమతి మొత్తాన్ని వారికి పంచుతున్నాం.

1. వి. పద్మారాణి (కొత్తపేట) 2. సి. హెచ్. శ్రీనివాసరావు (గుంటూరు) 3. బి. మహేశ్వర్‌రెడ్డి (హైదరాబాద్) 4. సి. హెచ్. వరలక్ష్మి (విజయవాడ) 5. జి. వెంకన్న యాదవ్ (జోగిపేట) 6. ఎ. వెంకటసుబ్బారావు (నందివెలుగు) 7. పి సుబ్రహ్మణ్యం (హైదరాబాద్) 8. డి. మంజూష (బెల్లంపల్లి) 9. ఎ. రాజేశ్వరి (చిలకలూరి పేట) 10. యస్. సురేందర్ (హైదరాబాద్) 11. పి. బాలామణి (హైదరాబాద్) 12. ఎ రత్నకుమారి (నందివెలుగు) 13. ఎ ఆశ్రిత చేతన్ (హైదరాబాద్)



శరత్‌బాబు, రాధిక 'పన్నీరు పుష్పాలు'



పూర్ణిమ, నరేష్‌కుమార్
'నాలుగుస్తంభాలాట'

# బొంబాయి సినిమా



స్తాడు రిపోర్టర్. అమ్మాయి ఏం చెప్పటంలేదు. అదే ఇప్పుడు షూట్ చేశాం" అని చెప్పారు

అప్పుడే "పాక్ అప్" చేశారని చెప్పాడు ఓ అసిస్టెంటు. అప్పటికే మేకప్ తుడిచేసుకుని డ్రెస్ మార్చి వెళ్ళిపోతూవున్న రిషిని షూటింగ్ చూడ్డానికి వచ్చిన కొందరు కాలేజీ అమ్మాయిలు ఆటోగ్రాఫ్‌ల కోసం అటకాయించారు గబగబా ఆటోగ్రాఫ్స్ సైన్ చేసి అందరికీ బై బై చెప్పారు రిషి.

## రోడ్డుమీద షూటింగ్

రోడ్డు మీద షూటింగ్ జరుగుతూ వుంది. టాక్సీ వెనగ్గా కెమెరా వుంది. ఎదురుగా వున్న లారీ డ్రైవర్ సీట్లో కూర్చున్న మజర్‌ఖాన్, మాస్టర్ రవి, రవి పక్కన కూర్చున్న ముష్టాక్ మర్చెంట్ కనిపించారు. మాకుతెలి

## ఒకేసారి ఏడుగురు పిల్లల్ని కన్న జిప్సీయువతి

హాస్పిటల్ గేటులో అడుగు పెట్టగానే అక్కడి జనం కన్పించారు. మెల్లగా జనాన్ని తప్పుకుంటూ లోపలికి వెళ్ళగా. ఓ చోట ప్రసూతి వార్డు అన్నబోర్డు చూశాను. లోపలికి వెళ్ళటానికి కుదరలేదు. ఎంట్రెన్స్ దగ్గర్నుంచి లోపలికి చూశా. మంచం మీద ఓ యువతి (జిప్సీలావుంది) పడుకున్నది పక్కనే ఏడుగురు పిల్లలు కేర్ కేర్ మని ఏడుస్తున్నారు.

అప్పుడే ఓ పత్రికా విలేఖరి వచ్చి తల్లీ పిల్లల్ని ఫొటోగ్రాఫ్ చేస్తూ పడుకున్న యువతితో మాట్లాడాలని ప్రయత్నించాడు. యువతి ముఖం అటు పక్కకి తిప్పుకుంది. "ఏమండీ మీ వయసెంత? ఏడుగురు పిల్లల్ని ఎలా కన్నారండీ" అన్నాడు ఆ జిప్సీ యువతి గుడ్లప్పగించి చూస్తుందేకాని ఏమీ మాట్లాడలేదు.

'కట్' కెమెరా ఈ వైపుకి తిప్పుకుండి అని ప్రయాగ్‌రాజ్ అనగానే లైట్సాఫ్ అని ఎవరో కేక వేశారు లైట్సు ఆరిపోగానే మంచం మీద పడుకున్న యువతి లేచి కిందకి దిగింది ఏడుస్తున్న పిల్లల్ని తీసుకోవటానికి ఐదారుగురు ఆడవాళ్ళు వచ్చారు. ప్రెస్ రిపోర్టర్ వెనక్కి తిప్పుకున్నాడు.

మన్‌మోహన్ దేశాయ్ గారి "కూలీ" చిత్రం కోసం పై దృశ్యం చిత్రీకరించారు ప్రయాగ్‌రాజ్. రిపోర్టర్‌గా రిషికపూర్. జిప్సీ యువతిగా షోమాఆనంద్ నటించారు. అంధేరీకి దూరంగా వున్న ఓ మిషన్ హాస్పిటల్లో షూటింగ్ జరుగుతోంది. ప్రయాగ్‌రాజ్ గార్ని కలుసుకుని "నమస్తే" అని సీక్వెంస్ ఏమిటండీ అన్నా.

"షోమాఆనంద్ జిప్సీయువతి. ఓచోట పోలీసులు ఈఅమ్మాయిని పట్టుకోవాలని ప్రయత్నించగా వాళ్ళకి దొరక్కుండా పారిపోతూ ఎదురుగా కన్పించిన ఓ బిల్డింగ్‌లో ప్రవేశించి దగ్గరగావున్న గదిలోకి దూరి దాక్కుందామని అనుకుంటూండగా మంచం కన్పిస్తే దానిమీద పడుకుంటుంది. ఈ మంచం మీదున్న అసలు పేషెంట్ ఒకేసారి ఏడుగురు పిల్లల్ని కంటుంది. ఈ వార్త తెలిసిన ప్రెస్ రిపోర్టర్ ఆవిడని కలుసుకోడానికి వస్తాడు. కాని పిల్లలు అసలు తల్లిని డాక్టర్లు పరీక్ష కోసం వేరొక చోటుకి తీసుకుపోగా ఈ అమ్మాయి అక్కడ పడుకుంటుంది. ఈ అమ్మాయే ఆ పుట్టిన పిల్లల తల్లి అనుకుని. ఈ అమ్మాయిని ప్రశ్నలు అడిగటానికి ప్రయత్ని



షోమాఆనంద్ 'కూలీ

యకుండా టాక్సీ కెమెరా ఫీల్డులోకి రావటం జరిగిందన్నమాట. లక్కీగా రిహార్సల్ జరుగుతూ వుంది కాబట్టి షూటింగ్ కేమీ ఆటంకం కలుగలేదు.


కెమెరామెన్ సిగ్నల్ యివ్వగా, లారీ ముందుకు కదిలింది. రోడ్డుమీద కాస్త ముందుకి వెళ్ళి అంటే కెమెరాను దాటివెళ్ళి ఆగింది. కెమెరాకి దగ్గరగా లారీని ఆపించారు డైరెక్టర్ హనీఫ్. రిఫ్లెక్టర్స్ సరిచేసి డ్రైవర్‌మీద లైట్ రిఫ్లెక్ట్‌చేసి కెమెరా డ్రైవర్‌మీద ఫోకస్ చేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ముష్తాక్ లారీ దిగి వచ్చాడు. యూనిట్‌లో అందరినీ పరిచయం చేశాడు. మజర్‌ఖాన్, మాస్టర్‌రవి చిరునవ్వుతో 'హలో' అన్నారు. ముష్తాక్ సిగరెట్ ఆఫర్ చేసి వద్దనటంతో "మంచిది - సిగరెట్లు తాక్కండి – హెల్త్ పాడవుతుంది" అన్నాడు. "షూటింగ్ వివరాలు చెప్పు" అన్నాను.

ముష్తాక్ చిలిపిగా నవ్వుతూ "రోడ్డుమీద షూటింగ్ జరుగుతున్నా మీకు కనీసం చిత్రం పేరు తెలుస్తుందనే అనుకున్నా. అది తెలియకపోవటం ఆశ్చర్యంగా వుంది" అన్నాడు. "రోడ్డుమీద షూటింగ్‌కీ చిత్రం టైటిల్‌కీ ఏమిటయ్యా లింక్" అన్నా.

"అదేగదా నేననేది– చిత్రం పేరు "రాస్తే ఔర్ రిస్తే" "రోడ్ మీద షూటింగు– మీకూ నాకూ వున్న స్నేహమే రిష్తా. అదే చిత్రం పేరు" అన్నాడు నవ్వుతూ ముష్తాక్ ఎందుకు నవ్వుతున్నాడో అప్పుడు అర్థమయింది. ఎప్పుడూ ఏదో చెప్పి నవ్విస్తూ వుంటాడు. కమేడియన్‌గా చిత్రాల్లో నటించినా, నిజ జీవితంలో కూడా, అందర్నీ నవ్విస్తూ టైమ్ పాస్ ఎలా అవుతుందో తెలీకుండా చేస్తాడు.

నిర్మాత బషీర్ అహ్మద్ అక్కడికిరాగా నన్ను పరిచయం చేస్తూ, సీరియస్‌గా "జాగ్రత్త.



'రాస్తే ఔర్ రిస్తే' వర్కింగ్‌స్టిల్

ఈ పత్రికలవాళ్ళు మీ పొట్ట గురించి రాసేస్తారు. నా బొజ్జ గురించి వ్రాయటానికి వీళ్ళకి సాధ్యంకాదు- ఎందుకంటే నాకు బొజ్జేలేదు" అన్నారు. ఆ మాటకు అందరూ నవ్వారు.

బషీర్ అహ్మద్‌ని వివరాలు అడగ్గా ఆయన "హీనా ప్రొడక్షన్స్ బానర్ కింద 'రాస్తే ఔర్ రిష్తే' నిర్మిస్తున్నా. దర్శకత్వం ఎమ్. హనీఫ్, సంగీతం ; ఉషా ఖన్నా. పాటలు : యోగేష్. చిత్రంలో మజర్‌ఖాన్, దీప్తి నవల్, భరత్‌కపూర్, కాదర్‌ఖాన్ ముష్తాక్‌మర్చెంట్, ప్రియదర్శిని, లీలామిశ్ర, మాస్టర్‌రవి మొదలగువారు నటిస్తున్నారు" చిత్రంపూర్తి చేసి జూన్ ఆఖరికిరిలీజ్ చెయ్యాలని అనుకుంటున్నా" అన్నారు.

ఈ సీన్‌లో మజర్‌ఖాన్ లారీ డ్రైవర్‌గా ముష్తాక్ అతని క్లీనర్‌గా, నటిస్తున్నారు. కుర్రవాడిని మజర్‌ఖాన్ తన కొడుక్కంటే ఎక్కువగా చూసుకుంటున్నాడు ఇప్పుడు కుర్రవాడు అమ్మ దగ్గరికి వెళ్ళాలని మారాం చేస్తే అక్కడికి తీసుకెళ్తున్నారు అమ్మగా దీప్తినవల్ నటిస్తున్నది. ఆవిడ వేశ్య. సెంటిమెంట్స్‌తో కొంత మెలోడ్రామావున్న చిత్రం. అని చెప్పారు బషీర్.

షాట్ అయ్యాక ముష్తాక్ వచ్చి 'చాయ్ తాగుదాం రండి' అన్నాడు. "వేళాకోళం చెయ్యకు ఈ రోడ్డుమీద చాయ్ ఏమిటయ్యా నీ తలకాయ" అన్నా.

"ఇదేనండీ మనదేశంలో వచ్చిన చిక్కు కమేడియన్నెవరూ సీరియస్‌గా తీసుకోరు" అని రోడ్డు పక్కగా నుంచున్న ఓ ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ అతన్ని



షోమాఆనంద్

పిలిచి "భయ్యా రెండు టీలు తీసుకురా- అని ఆగి. అతను కొంచెం దూరం వెళ్ళనిచ్చి యివ్వాళే అని కేకవేశాడు. అతను నవ్వుతూ వెళ్లిపోయాడు. ఏవో మాట్లాడుకుంటుండగా అతను తిరిగివచ్చి "పాలు లేవండీ" అన్నాడు.

–"చూశారా ఇదండీ బొంబాయిలోవున్న స్పెషాలిటీ"

"పాలు లేవంటే. స్పెషాలిటీ ఏంటయ్యా. అయిపోయి వుంటాయి. మరేం ఫర్వాలేదు"

"అది కాదండీ. ఇక్కడికి దగ్గరగా ఆరే మిల్క్‌కాలనీవుంది. సగం బొంబాయికి పాలుయిక్కడినించి సరఫరా అవుతుంది. కానీ మిల్క్‌కాలనీకి రెండు వందల ఎనభైయారు మీటర్ల ముప్పైమూడు సెంటీమీటర్ల దూరంలో వున్న మనకి పాలు లేవు అన్నారంటే స్పెషాలిటీకాదూ?

ఆఖరి షాట్ ముగిశాక కొందరు యూనిట్ మెంబర్లూ, నేనూ ముష్తాక్ మెటడార్‌లో గొరేగాంవ్ స్టేషన్ చేరుకున్నాం.

—వి. టి. కుమార్

(బొంబాయి ప్రతినిధి)


* * *



తులసి

# ఎన్.టి.ఆర్ స్వార్థాన్ని విడిచిపెడితే ఆంధ్రకేసరి చిత్రాన్ని అంకితం యిస్తాను

— విజయచందర్



'కరుణామయుడు' విజయచందర్ తన తాతగారైన 'ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు' జీవిత గాథను 'ఆంధ్రకేసరి' చిత్రంగా నిర్మిస్తున్నారు.

ఎన్.టి.ఆర్ రాజకీయ రంగ ప్రవేశంపై విజయచందర్ మద్రాసులో పత్రికా ప్రతినిధుల సమావేశం ఏర్పాటుచేసి 'ఎన్.టి.ఆర్.తో పోటీ చేస్తాను' అని స్టేట్‌మెంట్ యివ్వడంతో పత్రికల్లోనూ, రాష్ట్ర రాజకీయ వర్గాలలోనూ ఆవార్త ఎంతో సంచలనం కలిగించింది.

ఇటీవల విజయచందర్ హైదరాబాద్ వచ్చినపుడు 'సినిమా పత్రిక' కు యిచ్చిన యింటర్వ్యూలో కొన్ని పత్రికల్లో వచ్చిన స్టేట్‌మెంట్స్ చూసాను. నేను పత్రికల వారితో చెప్పింది ఒకటి వాళ్ళు రాసింది ఒకటి. నేను పత్రికల వారికి అర్థమయ్యేలా చెప్పలేకపోయానా? నేను చెప్పింది వాళ్ళు సరిగా అర్థం చేసుకోలేదో నాకు మాత్రం అర్థం కాలేదు' అన్నారు ఒక పత్రిక పేరును సూచిస్తూ.

## పాపులారిటీ కోసం కాదు

'రాజకీయాల్లో ప్రవేశించాలని నాకు అయిడియా లేదు. ఎన్.టి.ఆర్ తో పోటీచేస్తానని ప్రకటనలు యిచ్చి ఏదో చీప్ పాపులారిటీ సంపాదించుకోవాల్సిన అవసరం కూడా నాకు లేదు' అన్నారు విజయచందర్.

రాజకీయాల్లో ప్రవేశించాలనే ఉద్దేశ్యం మీకు లేనపుడు ఎన్.టి.ఆర్.పై పోటీ చేస్తానని స్టేట్‌మెంట్ ఎందుకిచ్చారు అని అడిగితే.

మరో ప్రకాశం

ఎన్.టి.ఆర్.ను నేను ఒటు

డిగా అభిమానిస్తాను, ఆరాధిస్తాను. అతను నటించిన ప్రతి చిత్రాన్ని కనీసం అయిదారు సార్లయినా చూసే వాడిని. అతనంటే అంత అభిమానం. ఎన్.టి.ఆర్. పార్టీ పెడుతున్నాడంటే ఆనందం కలిగింది. ఎన్.టి.ఆర్. క్రమశిక్షణ గల వ్యక్తి. ఆయనకున్న పాపులారిటీ ఫాలోయింగ్ వల్ల రాష్ట్రానికి ఎంతో సేవ చేయవచ్చును

తను కష్టపడి సంపాదించిన దాంట్లో కొంతైనా ప్రజలకు యిచ్చివుంటే ఎన్.టి.ఆర్ మరో ప్రకాశం అయ్యేవారు. 30 సంవత్సరాలుగా ఆయన పరిశ్రమలో వుంటూ పరిశ్రమలోని అయిదువేల మందికి ఎలాంటి సహాయం చేయలేదు. ఆ విషయం పరిశ్రమలోని వారందరికీ తెలుసు. అలాంటి వ్యక్తి ఆరుకోట్ల ఆంధ్రులకు ఎలాంటి సేవ చేస్తాడని నాకు అనిపించింది.

## సమాజానికి సేవ

సినిమా పవర్‌ఫుల్ మీడియా దాని ద్వారా సమాజానికి సేవ చేద్దామనే ఉద్దేశ్యంతో డాక్టర్ అక్కినేని, ఆదుర్తి సుబ్బారావుతో కలిసి 'సుడిగుండాలు' 'మరో ప్రపంచం' చిత్రాలు తీసి సినిమా ద్వారా ప్రజల్లో ఒక చైతన్యం తీసుకురావాలని ప్రయత్నించారు. అందులో డబ్బు రావచ్చు. నష్టం రావచ్చు అది వేరే విషయం. అలాంటి ప్రయోగాలు కాని ప్రయత్నాలు కాని ఎన్.టి.ఆర్.



'రాజాధిరాజు'

# ఎన్.టి.ఆర్-చుట్టూవున్న రాజకీయ నాయకులు పార్టీఫిరాయింపుదార్లే

సినిమాల్లో నాకు ఎక్కడా కన్పించ లేదు.

డాక్టర్ అక్కినేని తను చదువు కోక పోయినా ఎన్నో విద్యా సంస్థలకు విరాళాలు యిచ్చి విద్యాభివృద్ధికి పాటుపడ్డారు మన రాష్ట్రానికే కాకుండా తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోని విశ్వ విద్యాలయాలకు కూడా డొనేషన్లు యిచ్చారు. చిత్రసీమ హైదరా బాద్‌కు తరలి రావాలని కృషి చేస్తున్నారు.

అలాగే నటుడు కృష్ణ 'తేనె మనసులు' చిత్రం ద్వారా ప్రవేశించి ఎన్నో యిబ్బందులను ఎదుర్కొని నటుడిగా నిలబడి చిత్ర నిర్మాతగా. నటుడిగా పరిశ్రమలో ఎంతోమందికి ఆర్థికంగా సహాయపడుతున్నాడు.

మాదాలరంగారావు ఒక ఆశయ సిద్ధి కోసం ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చాడు. కృష ంలాజ

ఆర్టిస్టుల అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా వుండి అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణానికి స్టార్‌నైట్స్ ఏర్పాటు చేసి నిధులు ప్రోగు చేస్తున్నారు. కాని రామారావు గారు సీనియర్ ఆర్టిస్టుగా వుండి పరిశ్రమలో ఎవరికి ఏ విధమైన సహాయం చేయలేదని పరిశ్రమలో ప్రతి ఒక్కరికి తెలుసు.

మూడోవంతు

ఎన్ టి ఆర్. రాష్ట్రంలో కిరువు బాధితులకు, వరద బాధితులకు ప్రజలనుండి నిధులు వసూలు చేసి యిచ్చారే తప్ప తన సంపాదనలోంచి ఒక్క పైసా కూడా ప్రజలకోసం ఉపయోగించలేదు తనకు వున్న ఆస్తి పాస్తుల్లో కనీసం మూడోవంతైనా దేశానికి సమర్పించి తన త్యాగ భావాన్ని ఆయన రుజువు చేసుకోవాలి. తన ఆస్తిని ప్రజల ఉపయోగానికి వినియోగిస్తూ ప్రజలలోకి వెడుతున్నారా అంటే అదీ




విజయచందర్ 'ఆంధ్రకేసరి'

లేదు.

ఆంధ్ర కేసరి. వీరేశలింగం, డాక్టర్ అంబేద్కర్ వీరంతా ఆదర్శం అన్నారు. వారి అడుగు జాడల్లో నడుస్తానని అన్నారు. ఈ విషయం నాకు చాలా బాధ కల్గించింది. బీద ప్రజల కష్ట. సుఖాలు ఎన్.టి.ఆర్.కు తెలుసా? 1945లో టంగుటూరి ప్రకాశం పంతులు జైలునుండి బయటకు వచ్చిన తర్వాత జేబులో పైసా లేకుంటే ప్రజలే డబ్బుయిస్తే ఆ డబ్బునుకూడా పార్టీకి ప్రజలకు ఖర్చు చేసాడు. ఆంధ్రకేసరిలా

ఎన్ టి.ఆర్.కూడా తన సర్వస్వం ప్రజాసంక్షేమానికి ఉపయోగిస్తూ యీ మాట అనివుంటే ఎంతో బాగుండేది.





## అంకితం యిస్తాను

ఎన్. టి. ఆర్. తన ఆస్తి పాస్తులను, స్వార్ధభావాన్ని వదులుకుంటే మరో ఆంధ్రకేసరి కాగలరు. ఎన్ టి.ఆర్. అలా చేసిన నాడు నేను తీస్తున్న 'ఆంధ్ర కేసరి' చిత్రాన్ని ఆయనకు అంకితం చేస్తాను.

స్వాతంత్ర్యానికి పూర్వం దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆరోజుల్లో రామదండు స్థాపించి చీరాల పేరాల పట్టణాల్లో మునిసిపాలిటీ వద్దని, యింగ్లీషువారితో ఎదిరించి ఊరు విడిచి సముద్రతీరంలో యిళ్ళు కట్టించాడు. 1926లో పెదనందిపాడులో పన్నుల నిరాకరణ ఉద్యమంలో లూధర్ ఫోర్డ్‌కు ఎదురునిలిచి పోరాడారు. ఆనాటి నాయకులంతా ప్రజల కోసం, దేశంకోసం త్యాగాలు చేసారు. స్వార్ధమనేది వారిలో లేదు.

## అవకాశవాదులు

ఇన్నేళ్ళుగా రాని యీ ప్రజా సేవ ఆలోచన ఆయినలో యింత హఠాత్తుగా రావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎన్.టి.ఆర్. మనస్తత్వం పసివాడి మనసులా స్వఛ్ఛమైంది, పవిత్రమైంది. ఆయిన చుట్టూవున్న వాళ్ళందరూ యిప్పటికే నాలుగైదు పార్టీలు మార్చినవారు. దేశద్రోహులు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసినవారు. మరోపార్టీలో దెబ్బతిన్న వారందరికీ తన పార్టీలో అవకాశం యిస్తున్నారు ఎన్.టి.ఆర్

కొత్తసీసాలో పాత సారా మాదిరిగా అయితే ఆయన ఏం సాధించగలరు. ప్రజాసేవ ఏ విధంగా చేయగలరు. ఆయన ఉద్దేశ్యాలు, విధానాలు నెరవేరక పోగా దెబ్బతినే అవకాశముంది.


ఎన్. టి. ఆర్. అభిమాన సంఘాల్లో ఎందరో మేధావులు, చదువుకున్నవారు వున్నారు. వాళ్ళందర్నీ ఎన్.టి ఆర్. ఒక క్రమశిక్షణలో నడిపించి వాళ్ళందర్నీ పార్టీ ప్రతినిధులుగా ఎలక్షన్లలో నిలబెట్టి మంత్రి పదవులు యిస్తే బావుంటుందికాని దోపిడీదార్లను, పార్టీ ఫిరాయింపు దార్లనుపెట్టుకుని ప్రాంతీయపార్టీ పేరుతో పాపులారిటీని దుర్వినియోగం చేయడానికి ప్రయత్నిస్తే

మటుకు ఎన్.టి.ఆర్. ఏ స్థానం నుంచి పోటీచేస్తారో నేనూ అదే స్థానంనుంచి ఆయనకు పోటీగా యిండిపెండెంట్‌గా పోటీ చేయడానికి వెనుకాడను. నేను గెలుస్తానాలేదా అన్న ప్రసక్తిలేదు.

పార్టీ ఫిరాయింపుదార్లను కనుక ఆయన పార్టీనుండి వెళ్ళగొడితే అంతా ఆయనకు పూర్తి సహకారాన్ని అందివ్వటానికి రెడీగా వున్నాం అన్నారు విజయచందర్.

## ఎన్.టి.ఆర్ పరిశ్రమలో ఏ ఒక్కరికీ సహాయం చేయలేదు

ఎన్ టి.ఆర్. పై యీమధ్య పత్రికల్లో అనేకరకాలైన విమర్శలు వస్తున్నాయి. వారికి తెలియని విషయాలను చెపుతూ సరిగ్గా గైడ్ చేసే వ్యక్తులు ఆ పార్టీలో లేరు. ఇతర రాష్ట్రాలకు కరెంటు సప్లయ్‌గురించి ఎన్.టి.



'కరుణామయుడు'

ఆర్. మహానాడు సభలో చేసిన ప్రసంగం వింటే ఎంతో బాధ కలుగుతుంది. మన రాష్ట్రంలో యూనిట్ 4 5 పైసలకుయిస్తూ, పొరుగు రాష్ట్రాలవారికి 9 పైసలకే విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నారు అన్నారు. కాని నిజం ఎన్.టి. ఆర్ కు తెలియదులావుంది. మన రాష్ట్రంలో యూనిట్ 40 పైసలకే యిస్తూ పొరుగు రాష్ట్రాల వారికి 40పైసలకు సరఫరా చేస్తున్నారు అదే అయిదు పైసల లాభంతో. అలాగే ఆంధ్రకేసరి స్మారక తపాలా బిళ్ళ గురించికూడాను. 1972 అక్టోబరు 16న ఆంధ్ర కేసరి తపాళ బిళ్ళను విడుదల చేయడం జరిగింది.

"ఇప్పటికైనా నిజానిజాలను గుర్తించి ఎన్.టి.ఆర్. దేశసేవ చేయాలనే వుద్దేశ్యం గలవారిని మాత్రమే తన పార్టీలో చేర్చుకుంటే తప్పక విజయం పొందుతారు. మేమంతా ఆయనకు అండగా వుంటాం" అని విజయచందర్ అన్నారు.

—వెంకటరావు

✱ ✱ ✱



# ఫ్లాష్‌బాక్ — సరిత

## 14

నేను చాలా చిత్రాలకు ఔట్ డోర్ సెట్‌లోనే నటించాను. "ఒరు వెళ్ళాడు వేంగై యాగిరదు" (ఒక మేక పులి అవుతూంది) నాకు ఆ చిత్రం కోసం పోయిన ఆగస్టు 15 వ తారీఖు నాడు తమిళనాడు ప్రభుత్వం అవార్డును యిచ్చింది. శ్రీ ఎం. జి. ఆర్. గారు బహూకరించారు అవార్డుని. ఆ కలర్ ఫోటోని ఫ్రేం వేసి యింటి డ్రాయింగ్ రూంలో తగిలించాను. అదొక మర్చిపోలేని అనుభవం.

ఆ చిత్రం షూటింగ్ జరిగినప్పుడు, సౌండ్ ఇంజినీర్‌గారు మాటిమాటికీ నన్ను "గట్టిగా మాట్లాడమ్మా"!" అంటూ వుండేవారు. నాకు బిగ్గరగా మాట్లాడ్డం రాదు. సౌండ్ ఇంజినీర్ రికార్డు చెయ్యాలంటే కాస్త గట్టిగా మాట్లాడాలి. మన తలకు మీదుగా కెమెరాకు తెలియకుండా పైన మైకు వ్రేలాడుతుంటూంది. మైకు మాట్లాడే శబ్దతరంగాన్ని గ్రహించేటంత బిగ్గరగా డైలాగులు చెప్పమని అనేవారు. మొదట్లో చాలా కష్టపడేదాన్ని. నాకష్టాన్ని ఎవరితో చెప్పుకోను! రోజూ ఇంజినీర్‌కి గుడ్‌మార్నింగ్ చెప్పేటపుడు "ఈరోజు కాస్త బిగ్గరగా మాట్లాడానికి ట్రైచేస్తాను సార్" అనేదాన్ని.

ఒక్కోసారి రెండుమూడు టేకులు అయితే అరిచి, అరిచి డైలాగులు చెప్పినందువల్ల గొంతుకు బొంగురుపోయేది పెద్ద సెట్ అయితే మైక్ ఎక్కడో వుంటుంది అదొక ప్రాబ్లెమ్ చివరికి ఆ సినిమాలో డైలాగుల్ని తర్వాత డబ్ చేసారు ఆ చిత్రం దర్శకుడు దేవరాజ్ మోహన్ అదే మొదటిసారి ఆయనతో కలిసి వర్క్ చెయ్యడం! చాలా గొప్ప వ్యక్తి. తోడబుట్టిన సోదరుడికన్నా ఫర్‌ఫెక్ట్ హార్మనీ, అండర్‌స్టాండింగ్

ఆ చిత్రంలో ఒక సన్నివేశంలో దీపాన్ని ఆర్పి. ప్రమాణం చెయ్యాలి. నిజంగానే చేశాను. చెయ్యి కాల్చుకున్నాను. ఆ సీన్ ఎఫెక్టివ్‌గా రావడంతో ఆ బాధను మరిచిపోగలిగాను

ఈ మధ్య రీసెంట్‌గా రాజ్‌కుమార్‌గారితో కలిసి ఒక కన్నడ పిక్చర్ షూటింగ్‌కోసం "సంగమం" అనే చోటికి వెళ్ళాము. ఓరి దాబోయ్! అక్కడెన్నో నీటి పాములు. మనిషిని చూసినా అవి లెక్కచెయ్యవు. బెదరవు అదరవు కదలవు! రాళ్ళతో కొట్టి తరిమినా లాభం లేకపోయేది. అలా మెలిక తిరిగి యిలా చూస్తే: భయంతో వణికిపోయేదాన్ని. ఆ పాముల్ని చూస్తేనే నాకు ఎలర్జీ!

"కోట్టక్కరై" అనే ఊళ్ళోనే రోజూ షూటింగ్ జరిగేది. అక్కడొక మసీదు వుంది. దాని గురించి అక్కడివాళ్ళొక కథ చెబుతారు. "ఇద్దరు వ్యక్తులు పదిహేనేళ్ళ అమ్మాయి వెంట బడ్డారట. ఆ అమ్మాయి వీళ్ళనుండి తప్పించుకుని అడవిలోకి పరిగెత్తింది. అలా పరిగెత్తి, పరిగెత్తి అలసిపోయి, ఏంచెయ్యాలో పాలుపోక అక్కడున్న పెద్ద వృక్షాన్ని గట్టిగా కౌగలించుకుని 'నన్ను రక్షించు రక్షించు" అంటూ దీనంగా విలపించింది. ఆ ఆక్రందనలకు ఆ చెట్టు అమ్మాయిని తనలో ఐక్యం చేసుకుంది ఆ చెట్టు దగ్గరికి వచ్చిం తర్వాతనే ఆ అమ్మాయి మాయమైందని ఊహించి, వాళ్ళిద్దరూ ఆ చెట్టును నరికేరు రక్తం కక్కుకుని మరణించారు వాళ్ళు. తర్వాత జనం ఆ చెట్టుచుట్టూ ప్రహరీ గోడను కట్టి మసీదును కట్టేరు. రోజు చాలా మంది అక్కడికి వచ్చి ప్రార్థనలు చేస్తూంటారు. పది సంవత్సరాలముందు జరిగిన సంఘటన అది.


ఆ కథను వింటున్నప్పుడు నా మనస్సు అదోలా అయిపోయింది. చిత్రంలో ఆ చెట్టు కూడా కనిపిస్తుంది.

నాకున్న పెద్ద వీక్‌నెస్ ఏమిటంటే ప్రక్కన ఎవరన్నా నిలబడి



నవ్వుతూ మాట్లాడినా లేక మనం నవ్వేటట్లు ఏదైనా మాట్లాడినా, వాళ్ళప్రక్కన విలవిడి నేను నటిం చలేను. కమేడియన్లతో కలిసి నటించాలంటే నాకు చాలాభయం. వేటికి, షూటింగుల్లో మనోరమ, నాగేష్‌వంటి ప్రముఖ హాస్య నటు లతో కలిసి నటించినప్పుడు నా గుండెలు గుబగుబ లాడతాయి.

**కమేడియన్లతో కలసి నటించాలంటే నాకు చాలాభయం**



## కనుక్కోండి చూద్దాం-11

పై ఫొటోలో ఎంతమంది నటులు దాక్కున్నారో కనుక్కోండి చూద్దాం. ఎంతమంది నటులో వారి పేర్లేమిటో సరిగ్గా రాసిన వారి పేర్లు సినిమా పత్రికలో ప్రచురిస్తాం. సమాధానం కార్డుమీద మాత్రమే రాసి పంపాలి. పేరు, అడ్రసు రాయడం మర్చిపోకండి. —ఎడిటర్.

వాళ్ళున్నారంటే నవ్వకుండా ఉండలేను. సీరియస్‌గా నటించ లేను. ఏ మాత్రం నవ్వు వచ్చినా కంట్రోల్ చేసుకోలేక పకపక మని నవ్వేస్తాను.

మనోరమతో కలిసి నేనుచాలా చిత్రాల్లో నటించాను నవ్వలేక పొట్టచెక్కలవుతుంది. మనోరమ మాట్లాడితే నవ్వకుండా వుండ లేం, సీనియర్ ఆర్టిస్టు. ఎన్నో సంవత్సరాలఅనుభవం. శరీరాన్ని అదుపులో పెట్టుకున్న నటి. ఇంత వరకు ముఖంలో ఎలాంటిమార్పు లేదు. పర్సనాలిటీలో చేంజ్ లేదు వెయిట్‌లో ఛేంజ్‌లేదు గుణంలో ఛేంజ్‌లేదు!


ఆవిడకు వయస్సెంతోఎవరూ చెప్పలేరు. కనుక్కోవడంకోసం చాలా ట్రైచేశాను. ఊహూ లాభం లేదు. ఊహించడం కష్టం. ఎప్పుడైనా అదృష్టంకొద్దీ ఆవిడ పాస్ పోర్టుచూస్తే తప్ప కనుక్కోలేను. ఆవిడొక లేడీ మార్క్‌ట్వయిన్. మనోరమగారిలాంటి సుప్రసిద్ధ నటీమణితో కలిసి నటిస్తున్నా నంటే అది నాకెంతో గర్వకారణమైన విషయం!


కథకుడు, నటుడు, సంభాషణలకర్త, దర్శకుడు అయిన భాగ్యరాజాను తలచుకుంటే కూడా నాలో నవ్వు పొంగి పొరలుతుంది. ఆయన మామూలుగా మాట్లాడితే చాలు, నాకు విపరీతమైన నవ్వు వచ్చేస్తుంది ఎందుకో నాకు తెలియదుమరి! ఆయన హావభావాల్ని ప్రకటిస్తూ మాట్లాడితే, ఫక్కున నవ్వువచ్చేస్తుంది.

వచ్చేవారంమళ్ళీకలుస్తాను

* * *

సరిత, రాజీవ్ 'కోకిలమ్మ'





ఉపయోగించే పద్ధతులు ఆయా ఛాయాగ్రహకునిబట్టి వుంటాయి. నా మటుకు ఇండోర్‌లోనూ, అవుట్‌డోర్‌లోనూ మినిమం ఎక్విప్‌మెంట్‌తో పనిచేసి అనుకున్న ఎఫెక్ట్ తీసుకువస్తాను' అన్నారు.

### బ్యాక్ ప్రొజెక్షన్

బ్యాక్‌గ్రౌండ్‌ను ముందుగా తీసి దానిని ప్రొజెక్టర్ ద్వారా తెరమీద ప్రొజెక్ట్‌చేస్తూ స్క్రీన్‌కు రెండవ ప్రక్కనుంచి మనకు కావలసిన ఆర్టిస్టులను నిలబెట్టి చిత్రీకరించడం బ్యాక్ ప్రొజెక్షన్ అంటాం.

ఒక దృశ్యాన్ని తీసేటప్పుడు కెమెరా స్పీడును అనేకరెట్ల వేగంతో పరిగెత్తించడం ద్వారా స్లోమోషన్ ఎఫెక్ట్ వస్తుంది. సెకనుకు 90 నుండి 120 ఫ్రేముల

# కలర్-చిత్రాల్లోనే అనుకున్న ఎఫెక్ట్ తీసుకురావచ్చును —వి.ఎస్.ఆర్.స్వామి

35 ఎం. ఎం ప్రింటును 70 ఎం. ఎం. స్క్రీన్‌పై, 70 ఎం. ఎం. ప్రొజెక్టర్ ద్వారా ప్రొజెక్ చేయడంవల్ల చిత్రంలోని క్వాలిటీ దెబ్బ తింటుంది. ప్రొజెక్షన్‌లో బొమ్మ తేలిపోయినట్టుగా చాలా డల్‌గా వుంటుంది. పరీక్షగా చూస్తే ఆ తేడా ఎవరికైనా యిట్టే తెలిసిపోతుంది' అన్నారు ప్రముఖ ఛాయాగ్రహకుడు వి. ఎస్. ఆర్. స్వామి యిటీవల "ఊరంతా సంక్రాంతి" చిత్రం షూటింగ్‌లో కలిసినప్పుడు. ఈ మధ్య హైదరాబాద్‌లోని ఓ థియేటర్లో యిలాంటి ప్రయోగం చేసారని చెప్పినప్పుడు.

1969లో 'అసాధ్యుడు' చిత్రంద్వారా ఛాయాగ్రహకుడుగా పరిచయమైన వి. ఎస్. ఆర్. స్వామి యింతవరకు అరవై చిత్రాలకు పైగా కెమెరామెన్‌గా పనిచేసారు. దర్శకుని ఊహలకు రూపకల్పన చేయగల ప్రతిభావంతుడు వి. ఎస్ ఆర్. స్వామి

'పూర్వం రోజులకు యిప్పటికి ఛాయాగ్రహణంలో అనేక మార్పులు వచ్చాయని ముఖ్యంగా ఫిలిం ప్రాసెసింగ్‌లో ఎంతో అభివృద్ధి వచ్చిందనీ, నేడు సినిమాస్కోప్, 70 ఎం. ఎం. విస్టావిజన్ లాంటి నూతన పద్ధతుల ద్వారా ఎన్నో సినిమాలు అందంగా చిత్రీకరిస్తూ ప్రేక్షకుల్ని ఆకర్షించుకోవడానికి వీలు ఏర్పడింది' అన్నారు.

### ప్రేక్షకులను ఆకర్షించేది

'నా దృష్టిలో ఉత్తమ ఛాయాగ్రహణం అంటే ప్రేక్షకులను బాగా ఆకర్షించేదిగానూ, ఆ కళ ద్వారా కొంత విజ్ఞానాన్ని ప్రేక్షకులకు అందజేసేదిగానువుండాలి' అన్నారు.

'ఛాయాగ్రహణంలో శిక్షణ అనేది ఎంతో అవసరం. నేను యింగ్లీషు చిత్రాలను ఎక్కువగా చూస్తూ అందులోని టెక్నిక్‌ను బాగా ఆకళింపు చేసుకున్నాను' అన్నారు స్వామి.

### జాక్ కాడిఫ్

'వైకింగ్', 'స్పాటకస్' లాంటి ప్రపంచ ప్రఖ్యాతి పొందిన చిత్రాల ఛాయాగ్రహకుడు 'జాక్ కాడిఫ్' వల్ల నేను యిన్‌స్పైర్ అయ్యాను' అన్నారు వి. ఎస్. ఆర్ స్వామి.

'కెమెరాల్లో చాలా రకాలు వున్నాయి వాటిలో ముఖ్యంగా ఏరాఫ్లెక్స్ కెమెరా. మిఛెల్ కెమెరా. మొదటది అవుట్‌డోర్స్‌లో వాడేది, రెండోది స్టూడియోల్లో వాడేది. పోతే కెమెరా వరకు నడపడంవల్ల యీ స్లోమోషన్ ఎఫెక్ట్ తెరమీద చూడగలుగుతాం. చిత్రంలో హీరో హీరోయిన్‌లపై పాటల చిత్రీకరణలో యిలాంటి ప్రయోగాలు ఎక్కువగా చేస్తున్నాం' అన్నారు.

### మాస్క్ షాట్

ఒక చిత్రంలో హీరో ద్విపాత్రాభినయం చేస్తున్న చిత్రాలు నేడు మనం అనేకం చూస్తున్నాం. ఒకేవ్యక్తి రెండు పాత్రల్లో ప్రక్క ప్రక్కగా నిలబడి మాట్లాడుతున్నో, లేదా ఒకిరిచేయి ఒకిరు పట్టుకున్న దృశ్యాలను చూస్తున్నపుడు మనకు ఎంతో ఆనందం కలుగుతుంది. ఇలాంటి దృశ్యాలను ఎలా తీస్తారు అని అడిగితే.—

ఇలాంటి దృశ్యాలను చిత్రీక

రించే పద్ధతిని మాస్క్ షాట్ అంటారు. ఒకే ఆర్టిస్టును రెండు మూడు పాత్రల్లో చూపించాల్సి నపుడు కెమెరా లెన్స్‌లో కొంత భాగాన్ని మాస్క్ చేయడం అంటే మూసి వుంచడం జరుగుతుంది. ఇందులో కూడా అనేక రకాలు వున్నాయి. లైటింగ్ మాస్క్, బ్లాక్ పేపర్ మాస్క్ అని. ఒక ఆర్టిస్టు రెండు పాత్రలు పోషిస్తున్నపుడు మొదటగా ఏ ఆర్టిస్టు ఏ వైపు వుండాలో నిర్ణయించి మొదటి పాత్ర ఉన్న భాగాన్ని ఎక్స్‌పోజ్ చేసి, ఫ్రేము లోని రెండో భాగాన్ని మాస్క్ చేసి తర్వాత రెండవభాగం ఎక్స్‌పోజ్ చేస్తూ మొదటి భాగాన్ని మాస్క్ చేయడం మాస్క్‌షాట్ తీసే పద్ధతి అన్నారు.


రాజీవ్, స్వప్న 'కోకిలమ్మ'

## మీనియేచర్ షాట్

మరి మీనియేచర్ షాట్ అంటే...?

'మీనియేచర్ షాట్ అంటే పెద్ద పెద్ద వంతెనలు, కిట్టడాలు, భవనాలు, పటణాలు. వీటినిఅసలు సైజుకంటే చిన్నవిగా తయారు చేయటాన్ని మీనియేచర్ సెట్ అంటారు. అంటే ఒక పెద్ద భవనాన్ని అతి చిన్న సైజులో సెట్ చేసి స్పెషల్ లెన్స్‌ద్వారా చిత్రీకరించడంలో ఆ దృశ్యం మనం చిత్రాల్లో చూసేటప్పుడు నిజమైన భవనంలాగే పెద్దగా కనపడుతుంది. ఈ పద్ధతి ఎక్కువగా పౌరాణిక చిత్రాలు, జానపద చిత్రాల్లో ఉపయోగపడుతుంది' అన్నారు.

## నిర్మాతగా-దర్శకుడిగా


వి.ఎస్.ఆర్. స్వామి ఛాయాగ్రహకునిగానేకాక మంచి అభిరుచివున్న నిర్మాతకూడా ఆయన 'ఎదురీత', 'కలియుగ స్త్రీ', 'ఆపద్బాంధవులు' చిత్రాలు నిర్మించారు

'ఆపద్బాంధవులు' చిత్రాన్ని యిరవై రోజుల్లో నిర్మించాను అన్నారు స్వామి. నిర్మాతగా లోబడ్జెట్ చిత్రాలంటే యిష్టపడే స్వామికి ఓ చిత్రాన్ని కూడా డైరెక్టు చేయాలనే వుద్దేశ్యం వుంది.

'ఈ సంవత్సరాంతానికి ఓ చిత్రానికి దర్శకత్వం చేపట్టాలనే ప్రయత్నంలో వున్నాడు. త్వరలోనే వివరాలు ప్రకటిస్తాను అన్నారు. సహృదయుడు, దక్ష ఛాయాగ్రహకుడు అయిన వి.ఎస్.ఆర్. స్వామి ప్రస్తుతం కోటగిరి ఫిలింస్‌వారి 'ఊరంతా సంక్రాంతి', హేమ యింటర్నేషనల్‌వారి 'ప్రేమనక్షత్రం', 'రాముడు కాదు కృష్ణుడు' క్రిష్ణ క్రియేషన్స్‌వారి చిత్రం. కృష్ణ, శ్రీదేవిలతో రామిరెడ్డి దర్శకత్వం వహించే చిత్రం, 'సీతారాములు' హిందీ వెర్షన్, ఓ కన్నడ చిత్రానికి ఛాయాగ్రహకుడిగా పని చేస్తున్నారు.

—వెంకటరావు

✻ ✻ ✻

చిరంజీవి, నిర్మల, సుమలత 'శుభలేఖ'




# తారల కలల్లో.....

ఈ మధ్య ఓ యిద్దరు తారలు ఈస్టుమెన్ కలర్‌లో కలలు కన్నారు ఆ కలలు చలన చిత్ర రంగానికి ఎంత లాభం చేకూర్చుతుందో పాఠకులు ఊహించండి. తారలు కన్న కలలు మీరు కిని వుంటే.... అబ్బ! వ్వాటే లక్కీ యూ ఆర్....

## శ్రీదేవి గుండె దడదడలాడింది

పోయిన నెల సోమవారం నాడు నేనూ నా స్నేహితురాళ్ళం కలసి పిక్నిక్ వెళ్ళాం. పిక్నిక్ అంటే ఒకటె కోలాహలంగా వుంటుందిగదా! ఫ్రండ్సందరం ఒకటే ఆడిపాడి, నానా అల్లరి చేస్తున్న తరుణంలో, హఠాత్తుగా ఓ పెద్దమనిషి ఆకారం మావైపు రాసాగింది.

నా ఫ్రెండ్స్ అందరూ నన్ను విడిచి కాలికి బుద్ధిచెప్పారు. నాలో వణుకు ప్రారంభమైంది. ఉన్న శక్తినంతా కూడగట్టుకుని వేగంగా పరిగెత్తాను. అలా ఎంతసేపు పరిగెత్తినా, ఉన్నచోటు నుండి అరంగుళం అయినా కదలలేదు నేను. ఆ ఆకారం నెమ్మదిగా నా దగ్గరకు వచ్చి నన్ను పట్టుకుంది. బాబోయ్ అంటూ నిద్ర లేచాను. క్షణకాలం గుండె దడదడలాడింది.

ఆ రోజు పడుకునేముందు 'వీడియో'లో 'ఏషియన్' చిత్రం చూశాను. బహుశా దాని ప్రభావమే నాకీ కల రావడానికి కారణం.

## కవిత డ్రెస్ ఛేంజ్

కలలు రావడం సహజమేనండి. అవి అందరికీ వస్తాయి. నా స్పెషాలిటీ ఏమిటో తెలుసా? కలలో కల సన్నివేశాన్ని నటించాను. ఎలా అంటే శివాజీ గణేషన్ గారితో వివిధ వర్ణదుస్తులలో ఒక డ్యూయేట్ పాడాను ఆ సీన్‌లో ఎనిమిదిసార్లు డ్రెస్ ఛేంజిలున్నాయి.

అద్భుతమైన పాట, పాట పూర్తయిన వెంటనే కలకు ఫుల్‌స్టాప్ పడింది. మళ్ళీ మెలుకువ రాకుండా నిద్రపోయాను. ఉదయాన్నే ఈ విచిత్ర స్వప్నం నన్ను కితకితలు పెట్టించింది.

✻ ✻ ✻





## నువ్వా? నేనా?

ఇంతవరకు ఎనిమిదివందల చిత్రాలకు పైగా భరత నాట్యాలు, క్యాబరే డాన్సులూ వగైరా ఆటల్ని ఆడింది జ్యోతిలక్ష్మి. చెల్లెలు జయమాలిని ప్రస్తుతం డబుల్ సెంచరీని దాటింది.

వాళ్ళిద్దరూ దాదాపు ఆరు ఏడు తెలుగు చిత్రాల్లో కలిసి, నాట్యం చేసారు. ఈ మధ్య 'బొబ్బిలి పులి' చిత్రంలో "ఓ అప్పారావో ఓ సుబ్బారావో! ఓ రంగారావో! ఓ వెంకట్రావో" అన్న దాసరి పాటకు వీళ్ళిద్దరూ సుభాషిణి, విజయలలితతో కలిసి, బ్రహ్మాండంగా, ప్రేక్షకానందంగా ఆడేశారు.

షాట్ జరుగుతున్నంతసేపు జ్యోతిలక్ష్మి, జయమాలినీ కలిసే నాట్యం ఆడతారు. షాట్ పూర్తయ్యాకయిద్దరు [illegible] (అంటే జస్ట్ ఓ పదడుగుల దూరంలో) కుర్చీలో కూర్చొని, [illegible]పాటుగానైనా ఒకరివైపు మరొకరు చూడకుండా, పలకరించుకోకుండా, మౌనాచంద్రస్వాములా కూర్చుండిపోయారు.

పోనీ, నాట్య విషయం మీదైనా ఒకరికొకరు సలహాలు సంప్రదింపులూ చేసుకుంటారా అంటే అదీ లేదు. డాన్స్ విషయంలో కొచ్చేసరికి నువ్వా? నేనా? అని పోటీపడి ఆడేస్తారు. ఎ హెల్తీ కాంపిటీషన్!!

✻

జయసుధ, శోభన్‌బాబు 'బాబా లవ్'



# స్టూడియో సంచారం

గొట్టాయి. జయసుధ, శోభన్ బాబుచుట్టూ బాయిలెర్స్. చెంబులు, తపేలాలు' బుట్టలూ, తట్టలూ, సూట్ కేస్‌లూ, ఆవకాయజాడీలు, ఓహ్.... యిలా ఆరు రిక్షాలకు సరిపడే సామ్మాగ్రి కింద పరిచేసి వుంది.

"వాళ్ళిద్దరూ ఆ సామాన్లను ఏంచేస్తారని అడిగాను అసిస్టెంట్ డైరక్టర్‌ని.

"జయసుధ ఊర్నుండి వచ్చింది. వచ్చింది ఉత్త చేతుల్తో రాకుండా ఆరు రిక్షాల సామాన్లను తీసుకొచ్చింది"

మమత, సాక్షిరంగారావు 'ఆంధ్రకేసరి'



ఎక్కడ? అని ప్రశ్నల పరం పరల్ని కురిపిస్తుంటే, లైట్ బాయిస్ అదిరిపోతూ, హడా విడిగా తిరిగేస్తూ. "వన్ సెకండ్ సార్! టూ సెకండ్స్ సార్!" అంటూ లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు.

## హిందీ సిన్మాకి కూడా ఇంత గొడవ వుండదు

"ఈ లైటు ఇక్కడెందుకు పెట్టావయ్యా?" అని ఎవరో గట్టిగా అరిచేసరికి, అప్పటివరకూ మర మనుషుల్లా పని చేస్తున్న లైట్‌బాయిల్లో ఒకరు, అబ్బబ్బ! హిందీ సినిమా షూటింగ్‌కికూడా యింత ఆర్భాటాలుండవ్. నిదా నంగా లైటింగ్ ఏర్పాట్లు చేస్తారు. తెలుగు షూటింగ్ స్పీడ్ మరో చిత్రానికి వుండదు" అని విసుక్కున్నాడు.

ఆ విసుగుడు విన్న మరో లైట్ బాయ్ "హిందీవాళ్ళు ఒక రోజుకి రెండు, మూడు షాట్స్ తీస్తారు. కాబట్టి అంతా నెమ్మదిగా జరుగుతుంది. ఇక్కడలాకాదుగా. అంతా జెట్ స్పీడ్" అన్నాడు.

మళ్ళీ మొదటివాడు నోరు విప్పేలోపు, దర్శకుడు రామ మోహనరావు అటువైపు రావ డంతో ట్యూబ్ లైట్స్‌లా వెలిగి పోతూ రెడీ......రెడీ సార్!" అన్నారు.

"బాపూ" బొమ్మలా ఓ మూల సోఫాలో కూర్చుని, ఈ ఏర్పాట్ల న్నింటినీ వేడుగ్గా, యించుక విసుగ్గా చూస్తున్న జయసుధ, రిలీఫ్‌గా ఫీలయి, శోభన్‌బాబు దగ్గరకు వచ్చింది.

## కొత్త కాపురం

"సైలెన్స్!" అసిస్టెంట్స్ అరుపులు వున్న నిశ్శబ్దాన్ని చెద


" చిత్రం
పరిచయం
ర్వ నటనా
ప్రేక్షకుల్ని
కుని "రాధా
త్రం ద్వారా
ల్లో పటిష్ఠమైన
పాదించింది.
ంగులో అనేక
స్తున్న. రాధికకు
రంగంకన్నా తెలుగు
మీదే ఎక్కువ.

న్నారు. అని అంటుంది రాధిక.

"రాధాకల్యాణం"లో బాపుగారి ప్రతిభను మాటిమాటికీ పొగుడుతుంది రాధిక. క్లయిమాక్స్ సీన్‌లో కథానాయకుడు నన్ను ముద్దు పెట్టుకోవడం కోసం మేడ మీదికి పిలుస్తారు." అబ్బ! ఆ సన్నివేశాన్ని బాపుగారు ఎంత రమణీయంగా చిత్రీకరించారో! ఏ గ్రేట్ డైరక్టర్!

సావిత్రిగారి నటనం చే రాధికకు ప్రాణం. ఈ మధ్య

# ...లుగులో నటించడమే నాకు యిష్టం — రాధిక



ంది.
ల్‌షీట్స్"ని సరిగ్గా ఉప
చుకుంటారు తెలుగు
చిత్రానికి సంబంధించిన
ముందే బాగా అర్థమయ్యే
చెబుతారు. కథ ముందే
డంవల్ల, పాత్ర స్వభావం
లో ముందే గ్రహించగలుగు
ను. అంతేకాకుండా చిత్రం
ర్తయినంతవరకూ "షన్"
ంచి, ఎలాఎలా నటించాలో
గా అర్థమయ్యేటట్లు చెబు
రు ఇందుకు భిన్నంగా
సినిరంగం వుంది. ఇక్కడ
ఏమిటని అడిగడానికి వీల్లేదు.
వేళ కుతూహలపడి అడిగినా,
కెంత గర్వం అని "అహంకా
నటి" అని ముద్ర వేస్తు

సావిత్రి నటించిన "కైకొడుత్త దైవం" తమిళ చిత్రం చూసిందట. సినిమా చూస్తున్నంత సేపు కళ్ళు కన్నీటి కొలనులయ్యాయట. అందానికి అందం, నటనకు నటనగల అపూర్వ ప్రతిభావంతురాలు సావిత్రి అంటుంది రాధిక.

"వసంతత్తిల్ ఓర్ వానవిల్" (వసంతకాలంలో ఓ హరివిల్లు) ఔట్ డోర్ షూటింగ్‌కోసం శ్రీలంక వెళ్ళింది రాధిక. "నూవరోలియా"లో షూటింగ్ జరిగింది. ఐదు సంవత్సరాల తర్వాత జన్మస్థలాన్ని (రాధిక శ్రీలంకలో పుట్టింది.) సందర్శించడంలో వున్న థ్రిల్ మాటల్లో చెప్పలేను. నేను చదివిన స్కూలునుండి టీచర్స్, ఫ్రెండ్స్ అందరు నన్ను చూడ్డానికి వచ్చారు అప్పుడు శ్రీలంకలో నేను నటించిన "రత్తత్తిన్ రత్తిమే" చిత్రం విజయవంతంగా ఆడుతోంది

ప్రస్తుతం తెలుగులో చాలా బిజీగా వున్న రాధికను, మీరు యింతవరకు ఎన్ని చిత్రాలలో నటించారని అడిగితే "ఏమో: నా మేకప్ మెన్‌కే తెలియాలి. ఆయనే 'నోట్' చేస్తుంటాడు. ఇంతకు పూర్వం సావిత్రిగారి దగ్గర మేకప్‌మెన్‌గా వుండే శ్రీ చక్రపాణియే యిప్పుడు రాధిక దగ్గర మేకప్‌మెన్! నిజంగా నేను ఎన్ని చిత్రాల్లో నటిస్తున్నానో నేను లెక్క పెట్టుకోవడం లేదు" అంది రాధిక.

* * *

## ...మ్మాయిలంటే ...డిచచ్చే ఎల్విస్



ఎల్విస్ ప్రెస్లీ' పేరు ప్రఖ్యా
ఎంత గొప్పవో మనకంద
తెలుసు. ఎల్విస్ పాటలు వినని
బహుశా ఈ ప్రపంచం
రు. ఎల్విస్ చచ్చిపోయే

ముందు రోజుల్లో ఓ బ్లూఫిల్మ్‌ని నిర్మించేడుట. అమ్మాయిలంటే పడిచచ్చే ఎల్విస్‌కి అభిమాను లెంతో మందికూడా ప్రతీ రోజూ

అతన్ని అంటిపెట్టుకునే వుండే వాళ్ళు. గ్రేస్‌లాండ్‌లో తన

ఇంట్లో తను పోరాత్రి అయిదారుగురు అమ్మాయిలతో కలసి నగ్నంగా జరిపిన కార్యక్రమాలన్నీ తన మిత్రుడి సహాయంతో వీడియో టేప్ చేసుకున్నాడు. ఎల్విస్ పోయిన తర్వాత ఆ టేపుని అతి కష్టపడి సాధించిన ఓ ఎల్విస్ అభిమాని దాని [illegible] అత్యంత లాభంతో అమ్మేసుకుందిట.

*


సినీ 'మా'అందాలు
సినిమా పత్రిక

## స్టూడియో సంచారం

# శోభన్, జయసుధల కొత్త కాపురం

వాహినీ ఏడో ఫ్లోర్ ముందు. ఫోల్డింగ్ ఛైర్‌లో కూర్చుని రిలాక్స్ అవుతున్నారు శోభన్‌బాబు ఆయనెప్పుడూ అంటి పెట్టుకునుండే హిందీ మాస్టరు మరో ప్రక్క కూర్చుని. అప్పుడప్పుడూ నిట్టూర్చుతూ "హు! ఏమి ఎండ" అని అంటున్నాడు. "పొగడ దండ వలె వుంది గదూ!" అన్నాను ఆయన దగ్గరకు వెళ్ళి. నాకేసి విచిత్రంగా చూసి, "మీ ఉపమానం ఏడ్చినట్టుంది" అన్నారు హిందీలో ఏదో ఆలోచిస్తూ!

"సినిమా పత్రిక"లో శోభన్‌బాబుగారు రాసిన "ఔట్ డోర్ షూటింగ్ అనుభవం" చాలా బావుందని, పాఠకుల దగ్గర్నుండి ఉత్తరాలు, ప్రశంసలు వచ్చినట్టు ఆయనకి చెప్పాను. ఆయనోసారి మురిపెంగా నవ్వి "అవునండీ, నాకూ చాలా ఉత్తరాలు వచ్చాయి" అన్నారు శోభన్.

"ఈ మధ్య ఓ వారం రోజులు మీరు మద్రాసులో లేనట్టుంది!" నెమ్మదిగా శోభన్‌గారిని మాటల్లోకి దించాను.

"త్రివేండ్రంలో ఔట్ డోర్ షూటింగ్. నిన్ననే తిరిగొచ్చాను" అన్నారు.


"అక్కడి విశేషాలేమిటో చెప్పరూ!" అన్నాను ఛాన్స్ దొరికిందని.

"ఎండ....భరించలేని ఎండ. తాళశక్యంగాని ఎండ...." ఇంకా ఇంకా ఎండ...." అన్నారు వేసవి తాపానికి వేసారిపోతూ!

అంతలో అక్కడికి వచ్చారయ్యా అభిమానులు. శోభన్‌బాబు చుట్టుముట్టారు. సార్.. వంశగౌరవం చూశాం. మీ నటన సుపర్బ్!" అన్నారొకరు శోభన్‌కి మరింత దగ్గరగా నిలబడుతూ ఇలా చాలామంది అభిమానులు అభిమానంతో అందాల నటుడ్ని పలకరిస్తుంటే ఆప్యాయంగా వాళ్ళ ప్రశ్నలకి జవాబు చెబుతూ వాళ్ళని నవ్వించి, నవ్వి, భుజం తట్టి, వాళ్ళు కోరిన ప్రకారం "ఆటోగ్రాఫ్స్" యిచ్చి ఎవరి మనస్సూ నొప్పించక, వాళ్ళ ఆనందాన్ని మరింత పెంచి, పంపించారు శోభన్.

అసోసియేట్ డైరక్టర్ ఎస్. సురేష్‌కుమార్ వచ్చి, "సార్, షాట్ రెడీ" అన్నారు. నేనూ "రెడీయే" అని శోభన్ చకచక నడుస్తూ, సెట్‌లోకి వెళ్ళారు.

కెమెరామెన్ గోపాల్‌రెడ్డి ఆ లైట్ ఏదీ? ఈ లైట్


జయసుధ 'బాబూ ఆర్ట్స్'


'బాబూ ఆర్ట్స్' వర్కింగ్ స్టిల్

# స్టూడియో సంచారం

"ఎందుకు తీసుకొచ్చింది ?" నా ఫేరాక ప్రశ్న. శోభన్‌కి జయసుధకి కొత్తగా పెళ్ళయింది సార్. కొత్త కాపురానికి వచ్చింది. ఫలానారోజు బండికి వస్తున్నానని టెలిగ్రాం యిచ్చినా, శోభన్ స్టేషన్‌కి వెళ్ళలేదు. ఆ సామానులతో యింటికి వచ్చి, శోభన్ బాబుతో మాట్లాడే సన్నివేశం యిప్పుడు తీస్తారు చూసి తరించండి." అన్నారు. "తరిస్తాన్" అని చూడటం ఆరంభించాను.

"స్టార్ట్ ! యాక్షన్ !" దర్శకుడి ఆదేశం.

శోభన్‌బాబు బిత్తరపోయి చూస్తుంటారు. జయసుధ [illegible] దిగింది

"నేను రెండు రోజుల క్రితం యిచ్చిన టెలిగ్రాం యింకా అందలేదా ?" అడిగింది.

"అదే అందలేదు" అన్నారు శోభన్.

"ఓహో ! కొత్త కాపురాలు ఒక్కరోజు ఆగినా కుటుంబ నియంత్రణ జయప్రదం చేసినట్లేనని పోస్టల్‌వాళ్ళు భావించి, లేట్ చేసి వుంటారు" అంటూ సమాధానం పడింది జయసుధ.

"మరి నేను ఆఫీసుకెళ్ళి సెలవ్ పెట్టి వస్తాను. ఈలోపల నువ్వు సామాన్లను సర్దేయ్ !" అన్నారు శోభన్.

అలాగే మీరు త్వరగా వచ్చేయండి అన్నది జయసుధ సూట్‌కేసుని, బిందెని తీసుకుంటూ.

"వెంటనే వచ్చేస్తాన్." అని వెళ్ళిపోయారు శోభన్‌బాబు.

"కట్" అన్నారు దర్శకులు.

"ఆ తర్వాత ఏమవుతుందండీ !" అడిగాను.

"తర్వాత టెలిగ్రాం వాడు వస్తాడు టెలిగ్రాం చేతి పుచ్చుకుని" అన్నారు.

బావుంది గానీ, ఈ చిత్రానికి పేరు చెప్పకపోతే, మా పాఠకులు ఊరుకోరండీ !" అన్నాను.

"త్వరలో చెప్పేస్తానుగా" అన్నారు దర్శకులు.

ఇప్పుడు నేను చెప్పేదేమిటంటే, ఈ చిత్రం షూటింగ్ మే 4 నుంచి 15 వరకు, జూన్ 11 నుంచి 19 వరకు, జులై 16 నుంచి 20 వరకు జరుగుతుంది చిత్రంలో మొత్తం 5 పాటలుంటాయండి. మరేమో, ఈ చిత్రంలో శోభన్‌బాబు, జయసుధ కథానాయకులుగాను, యితర పాత్రల్లో సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, నిర్మల, వంశీకృష్ణ నటిస్తున్నారండి.

కథ: ఉషశ్రీ, మాటలు: పరుచూరి బ్రదర్స్, ఛాయాగ్రహణం: గోపాలరెడ్డి, సంగీతం: చక్రవర్తి, సహకార దర్శకత్వం: ఎస్. సురేష్‌కుమార్, సమర్పణ: అట్లూరి పూర్ణచంద్రరావు. దర్శకత్వం: జి. రామమోహనరావు, నిర్మాత: జి. బాబు.

-ఎల్యూ్య నారాయణ్రావ్

ఫోటోలు : సంతోష్‌కుమార్

* * *



శోభాఆనంద్ 'కూలీ'

# దాసరినారాయణరావు

మే 4 ఈ రోజుకో ప్రత్యేకత వుంది. ఆరోజు ప్రజా దర్శకుడు 'దాసరినారాయణరావు' పుట్టినరోజు


దర్శకుడుగా ఓ ప్రత్యేకతను సంతరించుకుని 'యిది దాసరి సినిమా' అనే పేరు తెచ్చుకున్న దర్శకుడు దాసరి. ఉదియం ఆరు గంటల నుండి రాత్రి రెండు గంటల వరకు నిర్విరామంగా కృషిచేస్తూ, తనను నమ్మిన నిర్మాతల చిత్రాలకు కథ,మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే నిర్వహిస్తూ ఆయా చిత్రాల వ్యాపారం కూడా చేసి పెడుతున్న ఒకే ఒక వ్యక్తి పరిశ్రమలో ఒక్క దాసరి నారాయణరావు గారే.

ఆర్టిస్టుల కాల్షీట్సు కన్నమించి దాసరికోసం వెయిట్ చేస్తున్నారు నిర్మాతలు.

సూపర్‌స్టార్స్ అమితాబ్ బచ్చన్ రాజేష్‌ఖన్నాలు దాసరి చిత్రాల్లో నటించాలని ఉవ్విళ్ళూరుతున్నారు. నటించి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్నారు. జితేంద్ర నటించే చిత్రాల్లో ఎక్కువ శాతం దాసరి దర్శకత్వంలో తయారవుతున్నవే అనడంలో సందేహం లేదు.




## హైదరాబాద్‌లో దాసరి



# రాష్ట్రంలో వంద ఓపెన్ ఎయిర్ థియేటర్లు నిర్మిస్తాను

హైదరాబాద్‌లో అడపాదడపా షూటింగ్‌లు జరుగుతున్నాయంటే కారణం దాసరి. నెల్లో పదిహేను రోజులవరకు యిక్కడే వుంటూ చిత్రాలు నిర్మిస్తున్నారు. దాసరితో చిత్రాలు నిర్మించాలనుకునే హిందీ నిర్మాతలు సైతం హైదరాబాద్‌లోనే చిత్రాలు నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 1 నుండి 10 వరకు కోటగిరి ఫిలింస్ "ఊరంతా సంక్రాంతి" షూటింగ్ జరిపి 11 నుండి 20 వరకు 'ప్రేమతపస్యా', 'మెహందీ రంగ్‌లాయేగీ' హిందీ చిత్రాల షూటింగ్ చేసి, 21 నుండి మే 1 వరకు 'రాముడు కాదు కృష్ణుడు' చిత్రం షూటింగ్ చేసారంటే నిర్మాతల పట్ల ఎంతటి అభిమానం, వృత్తి పట్ల ఎంతటి పట్టుదల వుందో ఎవరికైనా అర్ధమవుతుంది. నిజానికి ఆయన అంతగా శ్రమపడాల్సిన అవసరం లేదేమో అనిపిస్తుంది.



## పరిశ్రమకే ఆప్తుడు

నటీనటులు, సాంకేతిక నిపుణులు, సహాయదర్శకులు,నిర్మాణ నిర్వాహకులు, ఎంతో మంది, ఎన్నో కుటుంబాలు యించుమించుగా యిండస్ట్రీ ఒక్క 'దాసరి' పైనే ఆధారపడి వుంది. డాక్టర్ అక్కినేని గారన్నట్లు 'ఒన్ యిన్ ది మిలియన్' దాసరి. అందరి విషయంలోనూ తనదే బాధ్యత. ఆ బాధ్యత నుండి తప్పించుకుంటే ఎలా అన్న తపన ఆయనలో వున్నాయి. పరిశ్రమలో ఎవరైనా ఆపదలో చిక్కుకున్నారంటే అందరికంటే ముందు వుండేది దాసరిగారే. అందుకే దాసరి సిఫ్టా ప్రెసిడెంట్‌గా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.

పరిశ్రమలో ఎన్నో ప్రయోగాలు చేసారు. చేస్తున్నారు. 'స్వర్గం-నరకం', 'నీడ'కు సంబంధముందా? 'సర్దార్ పాపారాయుడు' సబ్జెక్ట్ ఎక్కడ. 'ప్రేమమందిరం'లో నాలుగు తరాల దేవదాసీల చరిత్ర ఎక్కడ. ఒక సినిమాకు యింకో సినిమాకు ఎంతో వైవిధ్యం! తనను నమ్ముకున్న అసిస్టెంట్స్ యీనాడు స్వతంత్రంగా జీవించేలా, తలెత్తుకు తిరిగేలా చేసారు.

## సాంస్కృతిక సంస్థలు

ఇటీవల దాసరి అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై నిర్మిస్తున్న హిందీ ప్రొడక్షన్ నెం 1. 'ప్రేమతపస్యా' సెట్స్‌లో కలిసినపుడు తన పుట్టినరోజు సందర్భంగా తాను తీసుకుంటున్న నిర్ణయాలను ప్రకటించారు.

'రాష్ట్రం మొత్తంలో నాపేరు మీదవున్న 228 అభిమాన సంఘాలను దాసరి కల్చరల్ అసోసియేషన్‌గా మారుస్తున్నాను. ఒక

వేళ ఆలా మార్చని పక్షంలో ఆ అభిమాన సంఘాల వారికీ నాకూ ఎటువంటి సంబంధమూ వుండదు' అని ధృఢంగా చెప్పారు.

### కొత్తవారితో నాటకాలు

'ఒక్కో అసోసియేషన్ నుండి ఒకో బీద విద్యార్థిని ఎన్నుకుని అతని చదువుకయ్యే ఖర్చును నేను భరిస్తాను. అలాగే ఒక్కో అసోసియేషన్ తరపున అంతా కొత్త వారితో నెలకు నాలుగైదు నాటకాలు ఆడిస్తాను. దానికయ్యే ఖర్చులో సగం ఖర్చు నేను భరిస్తాను. మిగతా సగం అసోషియేషన్ భరిస్తుంది' అన్నారు.

'రంగస్థలనటీనటులను ప్రోత్సహించేందుకుగాను రాష్ట్రం మొత్తంమీద సుమారు ఒక వంద



## అంతా కొత్తవారితో నెలకు నాలుగు నాటకాలు ఆడిస్తాను

ఓపెన్ ఎయిర్ థియేటర్లు నిర్మించాలని ప్రయత్నిస్తున్నాను. ఒక్కో థియేటరు నిర్మాణానికి సుమారు ఇరవై వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో కూడా సంప్రదించాను. ప్రభుత్వం ఏ మాత్రం సహాయం చేస్తుందో ఎదురు చూస్తున్నాను' అన్నారు.

'మే 4న మద్రాసులోని తారక ప్రభు సినీ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం జరుగుతుందని, హైదరాబాద్‌లో స్టూడియో నిర్మించే ఉద్దేశం ఇంతలో లేదు'.

### స్టార్ నైట్స్

సిఫ్టా ప్రెసిడెంట్‌గా నాలుగో సారి ఎన్నికైనందుకు అభినందిస్తూ 'ప్రెసిడెంట్‌గా మీరు తీసుకోబోయే నిర్ణయాలు ఏమిటి?


'దర్శకుల సంఘానికి స్వంత భవనం, కార్యాలయం సంఘంలో గల ప్రతి సహాయ దర్శకుడికి గృహ సౌకర్యం, సభ్యుల మధ్య

నిరుద్యోగ నివృత్తికి ఫిల్మ్ కోఆపరేటివ్ ఏర్పాటు, అయిదు లక్షల రూపాయలతో సిఫ్టా ట్రస్టును ఏర్పాటు చేయడం, సఫ్టా నిర్వహిస్తున్న రిఫ్రెషర్ కోర్స్‌ను ఆంధ్ర, తమిళనాడు ప్రభుత్వాలు గుర్తించేందుకు ప్రయత్నించడం, త్వరలో ఆర్టిస్టుల అసోసియేషన్‌తో సంప్రదించి స్టార్ నైట్స్ ఏర్పాటుచేసి నిధి వసూలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం' అన్నారు.



### ప్రభుత్వ సహాయం

పరిశ్రమలోని వారి ఆదాయాల



నగేష్, దాసరి నారాయణరావు 'ఊరంతా సంక్రాంతి' సెట్స్

గురించి చెప్తూ 'నిలకడలేని ఆదాయాలు సంపాదిస్తున్న నటీనటులు, సాంకేతిక నిపుణులకు ప్రత్యేక ఆదాయపు పన్ను విధానాన్ని రూపొందించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారు

అక్కినేనికి సీన్‌ను వివరిస్తున్న దర్శకుడు దాసరి



తెరమరుగైన నాడు ప్రభుత్వం వారి పరిస్థితిని అర్థం చేసుకుని వారినుండి వసూలు చేసిన

## ఒక్కో అసోసియేషన్ నుండి ఒక బీదవిద్యార్థిని చదివిస్తాను

ఆదాయపు పన్నులో 5 లేక 10 శాతం వారి జీవనోపాధికోసం ప్రభుత్వం తిరిగి చెల్లించవలసిన అవసరం వుంది" అన్నారు.

"పరిశ్రమ అభివృద్ధి, సంక్షేమ ప్రయోజనాల దృష్ట్యా యిదివరకన్న నిర్మాతలు, సాంకేతిక నిపుణులు నటీనటుల మధ్య ఐక్యత అవగాహన పెంపొందించవలసిందిగా తాను ప్రయత్నిస్తున్నాను" అన్నారు

"చలన చిత్రపరిశ్రమను కేంద్ర ప్రభుత్వం పరిశ్రమగా గుర్తించి యితర పరిశ్రమలకు యిస్తున్న ఆర్థిక సహాయాన్ని చిత్ర పరిశ్రమకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాం" అన్నారు

### బ్యాంకుల సహాయం

చిత్ర నిర్మాణానికి బ్యాంకుల సహాయం గురించి మాట్లాడుతూ "పరిశ్రమలు స్థాపించే వారికి 75 నుండి 80 శాతం వరకు బ్యాంకులు ఋణసహాయం చేస్తున్నాయి. ఆ విధంగానే చిత్ర నిర్మాతలకు కూడా చిత్ర నిర్మాణానికి సహాయ పడాలని ప్రభుత్వ సహాయం కోరుతున్నాను" అన్నారు.

"అవార్డు చిత్రాలకైన ఖర్చంతా సబ్సిడీగా యివ్వాలి. అప్పుడే మంచి చిత్రాల నిర్మాణానికి నిర్మాతలు ముందడుగు వేస్తారు" అన్నారు.

### జీవితభీమా

ఫ్రీలాన్సర్స్‌తోపాటు పరిశ్రమలోని ఉద్యోగులకు ఆరోగ్య వైద్య సౌకర్యాలు, ప్రావిడెంట్ ఫండ్, జీవితభీమా సదుపాయాలు కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నామని, పరిశ్రమ అంతా ఒకటైతే యీ లక్ష్యాన్ని సాధించవచ్చు" అన్నారు.


### హిందీ నిర్మాతగా

ప్రస్తుతం అనేక చిత్రాలకు దర్శకత్వం వహిస్తున్న దాసరి "తెలుగులో విజయవంతమైన 'శివరంజని' చిత్రాన్ని హిందీలో రేఖ కథానాయికగా 1983 మార్చిలో నిర్మిస్తానని" చెప్పారు.

దాసరి దర్శకత్వం వహించిన "గోల్కొండ అబ్బులు" "స్వయంవరం"తో పాటు "మెహందీ రంగ్ లాయేగీ" మే 21న, జూన్‌లో "మేఘసందేశం" ఆగష్టు 12న "ప్రేమ తపస్య" అదే నెలలో "రాముడు కాదు కృష్ణుడు". విజయదశమి కానుకగా "ఊరంతా సంక్రాంతి" చిత్రాలు విడుదల కానున్నాయి. దాసరి అంటే విజయం. దాసరి అంటే మినిమం గ్యారంటీ, దాసరి అంటే శ్రమ- పరిశ్రమ

—వెంకటరావు

* * *





# తారలతో సెట్స్ పైనా బయటా!

మోహన్ కుమార్





## లక్ష్మి స్వంత చిత్రం

లక్ష్మి స్వంతచిత్ర నిర్మాణం ప్రారంభించారు. సంస్థ పేరు 'గుణచిత్ర' ఈ సంస్థ నిర్మించే తొలి చిత్రం షూటింగ్ ఏప్రిల్ 17వ తేదీ ఉదయం 11 గం॥లకు ప్రసాద్ స్టూడియోలోని పెద్ద ఫ్లోర్‌లో ప్రారంభం అయింది. మురళీ మోహన్ రథ సారథి నాయకానాయి కలు శోభన్‌బాబు, లక్ష్మిలపై తీశారు దర్శకుడు భార్గవ.

"తొమ్మిదిన్నరనుంచి పది న్నర వరకూ రాహుకాలం కావడం వల్ల కాస్త లేటుగా ప్రారంభించడం జరిగింది. అయితే పూజ తొమ్మిది గంటలకే చేశాం" అన్నారు, నిర్వాహకుడు శ్రీ వి. సి. గణేశన్.

### నేను కాదు

"ఎక్జిక్యూటివ్‌గా యీ చిత్రానికి నిర్మాతను నేను కాదు. మా వారు (మోహన్) గణేశన్‌గారు కలిసి నిర్మిస్తున్న చిత్రము ది. నేనూ రెమ్యూనరేషన్ తీసుకునే నటిస్తున్నాను" అన్నారు నవ్వుతూ లక్ష్మి.

### కన్నడ మాతృక

అనా హెగ్డె (ఆమె అడుగులు) కన్నడ చిత్రం యీ చిత్రానికి మాతృక అనీ, కర్నాటకలో యీ చిత్రం ఘనవిజయం సాధించిందని నటుడు, లక్ష్మి భర్త, యీ చిత్రానికి నిర్మాత అయిన మోహన్ చెప్పారు. నవ వధూవరులు లక్ష్మి, శోభన్‌బాబు పెళ్ళి దుస్తుల్లో. శోభన్‌బాబుని పెంచిన ఫాదర్ జగ్గయ్య యింటికి రావడం, ఈ నవ వధూవరుల్ని ఆయన ఆశీర్వదించి హితోక్తులు చెప్పడం మున్నగు దృశ్యాలు ఆ పూట తీశారు.

### సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్

చిరంజీవి, రంగనాథ్, పండరీబాయి, మాడా మరో నాలుగు ముఖ్య భూమికల్లో కనిపించే ఈ చిత్రంలో జగ్గయ్య గెస్ట్ ఆర్టిస్ట్. సంభాషణలు: రామకృష్ణరాజా, సంగీతం: కె వి. మహదేవన్, కెమెరా: చిట్టిబాబు, నిర్వహణ: వి. సి. గణేశన్. నిర్మాత: మోహన్. దర్శకత్వం: భార్గవ.

ఇది సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ అని, తొలి షెడ్యూలు నాలుగు రోజుల పాటు జరుగుతుందనీ, రెండవ షెడ్యూలు మే ఒకటి నుంచి ఏడు వరకూ, జులై 1 నుంచి 30 వరకు జరిగే మూడవ పెద్ద షెడ్యూల్‌తో నిర్మాణం పూర్తి అవుతుందనీ మోహన్ చెప్పారు.

### లక్ష్మి అమెరికా యాత్ర

జూన్‌లో లక్ష్మి అమెరికా వెళుతున్నారు గనుక, జూలైలో చివరి షెడ్యూలు పెట్టారు.

ఈ తెలుగు చిత్రానికి కన్నడ దర్శకుణ్ణి ఎందుకు వినియోగించారని అడిగినపుడు, "అవళ హెజ్జె" చిత్రానికి దర్శకత్వం వహించింది ఆయనే గనుక, దీనికీ ఆయన్నే నియమించడం జరిగిందని మోహన్ చెప్పారు.

## కృష్ణ-శివాజీ

వాహినీ 4వ ఫ్లోర్‌లో విశ్వప్రశాంత్ మూవీస్ వారి "నివురు గప్పిన నిప్పు" పతాక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు, దర్శకుడు కె. బాపయ్య.

మధ్యాహ్నం రెండు గంటల సమయం.... సెట్లో కృష్ణ, శివాజీ, జయప్రద వున్నారు. కృష్ణ, శివాజీ తీవ్రంగా వాదించుకుంటుంటే, మధ్యలో జయప్రద వచ్చి శివాజీ గార్ని ఎటాక్ చేసింది, పెద్ద డైలాగ్‌తో.

### హీరోగారి కంపెనీ

'కట్' అన్నారు, దర్శకుడు బాపయ్య. నిర్మాత అడుసుమిల్లి లక్ష్మీకుమార్ తండ్రి విశ్వేశ్వర రావుగారు అప్పుడే వచ్చినట్లున్నారు. ఆయన్ని చూసి శివాజీ మీరు మాతో భోజనానికి రాకుండా వెళ్ళిపోయారా, మా భోజనానికి హీరోగారు (కృష్ణ) కంపెనీ యిచ్చారు" అన్నారు.

"నాకు తెలీదు. మీరు ఇంటికి వెళ్ళారనుకున్నాను" అన్నారు విశ్వేశ్వరరావుగారు.

ఈ పతాక సన్నివేశాల చిత్రీకరణతో "నివురుగప్పిన నిప్పు"

నిర్మాణం పూర్తి అవుతుంది. మేలో విడుదల చేస్తామంటున్నారు నిర్మాత" అన్నారు దర్శకుడు బాపయ్య.

బాపయ్య ఎర్రమల్లెలు చిత్రాన్ని హిందీలో తీస్తున్నారు. నిర్మాతలు కలకత్తాకు చెందినవారు మిధున్ చక్రవర్తి నాయకుడని చెప్పారు.

బాపయ్య దర్శకత్వం వహిస్తున్న 'నివురుగప్పిన నిప్పు' లో కృష్ణ, శివాజీగణేశన్‌ల పెర్ఫార్మెన్స్ విశేషాంశంగా వుండగలదని పలువురు భావిస్తున్నారు 'వైవిధ్యం కలిగిన కథతో, నావెల్ బాక్‌గ్రౌండ్‌లో యీ చిత్రాన్ని రూపొందించాము' అన్నారు నిర్మాత లక్ష్మీకుమార్. చక్రవర్తి, సంగీతం: వేటూరి, పాటలు, భమిడిపాటి మాటలు, వెంకట్, ఛాయాగ్రహణం, నెరపుతున్న యీ చిత్రం ఆంధ్రాలో సాయికృష్ణ ద్వారా విడుదలవుతుంది.



శివాజీగణేశన్, జయప్రద, కృష్ణ 'నివురుగప్పిననిప్పు'

## ప్రేమ సంకెళ్ళు చివరి షెడ్యూలు!

"క్రిందటి నెలలో రెండవ షెడ్యూలు పదిహేను రోజుల పాటు ఊటీలో జరిపాము అందులో మూడు పాటలు, కొన్ని ముఖ్య సన్నివేశాలు చిత్రీకరించాము" అన్నారు, విజయనిర్మల.

"ఇప్పుడు జరుగుతున్నది మూడవ షెడ్యూలు దీనితో నిర్మాణం పూర్తి అవుతుంది అన్నారామె. అణ్ణానగర్‌లో ఇంతకుముందు ఎవరూ షూట్ చేయని ఓ అందమైన ఆధునిక బంగళాలో 'ప్రేమ సంకెళ్ళు' చివరి షెడ్యూలు జరుపుతున్నారామె.

శ్రీ విజయకృష్ణా మూవీస్ పతాకంపై యస్ రామానంద్ నిర్మించే యీ చిత్రంలో నవనాయకుడు నరేష్‌కుమార్, శ్యామల నాయకా నాయికలు జగ్గయ్య, గిరిబాబు, సత్యనారాయణ మున్నగువారు తక్కిన ముఖ్య భూమికలు పోషిస్తున్న యీ చిత్రానికి మాటలు: ఆత్రేయ, పాటలు: వేటూరి, సంగీతం: రమేష్‌నాయుడు, కెమెరా: పుష్పాల గోపీకృష్ణ, కూర్పు: ఆదుర్తి హరనాధ్, నిర్వహణ: యస్ రవికుమార్, సహనిర్మాత: యస్. రఘునాధ్.

## నాలుగు స్తంభాలాటలో ఐదు పాటలు

నవతా కృష్ణంరాజు గారి

'నివురుగప్పిననిప్పు' సెట్‌లో శివాజీగణేశన్, కృష్ణ, దర్శకుడు కె. బాపయ్య



తారల్లో ఒక తారగా పేర్కొన
వచ్చును ఆయన ఏం చేసినా,
ఏ సినిమా తీసినా అందులో ఒక
కొత్తదనం. అందం. హుందా
వుంటాయి. ఇప్పుడు ఆయన

జంధ్యాల దర్శకత్వంలో నిర్మి
స్తున్న 'నాలుగు స్తంభాలాట'లోని
ఐదుపాటలు యిటీవల చూపిం
చారు. యుక్తవయసులో అడుగు

పెట్టిన ఇద్దరబ్బాయిలు, ఇద్దర
మ్మాయిలు (నరేష్ కుమార్,
ప్రదీప్, పూర్ణిమ, తులసి)
నాలుగు స్తంభాలు ఈ నాలుగు
స్తంభాలాటకి నలుగురు మూల

విరాట్ లు. వారు నిర్మాత కృష్ణం
రాజు, దర్శక.రచయిత జంధ్యాల,
సంగీత దర్శకులు రాజన్
నాగేంద్ర, కెమెరామన్ యస్
గోపాలరెడ్డి.

మేము చూసిన యీ అయిదు
పాటలు ఎంతో చక్కగా
వున్నాయి. ఈ పాటల
చిత్రీకరణలో ఎంతో

ఆధునికత దర్శకుడుగా జంధ్యాల
ప్రజ్ఞాపాటవాలు కొట్టవచ్చినట్లుగా
కనిపించాయి. పాటల చిత్రీ
కరణలో వెనకి శ్రీ ఆదుర్తి
సుబ్బారావు ఆ తర్వాత తరంలో
కె. రాఘవేంద్రరావుకి, మంచి

పేరు. పాటల చిత్రీకరణలో వారి
ప్రత్యేకత స్ఫుటంగా కనిపిస్తుంది.
ఇపుడు జంధ్యాలకు కూడా ఆ
ప్రత్యేకత వచ్చిందని యీపాటలు
చూసినపుడు మాకు అనిపించింది.

అంతా హుషారుగా, ఉత్సా

హంగా ఆడుతూ, పాడుతూ
నలభై రోజుల్లో విశాఖ పరిసరాల్లో,
అరకై లొకేషన్స్‌లో చిత్రీక
రించిన 'నాలుగు స్తంభాలాట' యీ
తరం చిత్రాలకు ప్రతీక.

* * *

# విదేశీ చిత్రం

## జీవితమే ఓ ఏక్సిడెంట్

హాలీవుడ్ నటి ఎలిజబెత్ టెయిలర్ 'క్లియోపాత్ర'లో క్లియోపాత్రగా నటించింది. ఆ పాత్ర ఆత్మహత్య చేసుకుని చని పోతుంది.



నిజ జీవితంలో ఎలిజబెత్ టెయిలర్ అంత పని చేసే ప్రయత్నం చేయలేదు. కాని చావుకి చాలాసార్లు దగ్గరగా వెళ్ళింది. 30 సార్లు ఆమెకి ఆపరేషన్స్ చేశారు.


తన 11వ ఏట మొదటిసారిగా ఓ చిత్రంలో నటిస్తూ, సెట్స్‌లో కాలు విరక్కొట్టుకుంది. డాక్టర్ దగ్గరకి తీసుకెళ్ళారు నిర్మాతలు.

తర్వాతి సంవత్సరం మరో చిత్రంలో నటిస్తూండగా గుర్రం మీద నించి పడి ఆమె వెన్నుపూసకి శాశ్వతంగా హాని కలిగింది. క్లియోపాత్ర చిత్ర నిర్మాణ సమయంలో అరుదైన ఓ రకం నిమోనియా జ్వరం వచ్చింది. గంట కంటె ఎక్కువ బ్రతక దన్నారు డాక్టర్లు. కాని బ్రతికింది. ఎలా బ్రతకగలిగిందో మెడికల్ సైన్స్‌కి అందలేదు.

ఓ సారి చికెన్ తింటూంటే 2 అంగుళాల ఎముక గొంతులో గుచ్చుకుంది. గాలి ఆడక మరణించి వుండేది. వెంటనే ఆస్పత్రిలో గొంతుకోసి ఆ ఎముకని బయటకి తీసారు. ఓ సారి కంట్లో లోహపు పొడి ఎగిరొచ్చిపడ్డది. ఫలితంగా చదివేటప్పుడు కళ్ళ జోడు ధరించాలి. 50 ఏళ్ళ ఎలిజబెత్ మిగతా నటీనటులలాగా మొహంలో ముడతలు పోగొట్టు కోడానికి ప్లాస్టిక్ సర్జరీ జోలికి పోలేదు. ఆస్పత్రికి తరచు వెళ్ళ డంతో అదంటే విసుగు.

—సత్యాదేవి

*




నరేశ్, ప్రదీప్
'నాలుగు స్తంభాలాట'



నరేష్ కుమార్, తులసి
'నాలుగు స్తంభాలాట'

# ఫాన్ క్రేజ్

మురళీధర్



సినీనటులకి, నటీమణులకి అభిమాన సంఘాలు పెట్టడం, తారలకి బహుమానాలు పంపుకోవడం, తారల ఇళ్ళకి వెళ్ళడం, తమ అభిమాన నటీనటుల ఫొటోలు సేకరించి కొంపంతా అంటించుకోవడం, విడుదలైన మార్నింగ్‌షో కోసం పండంటి పెర్రికాట్ చొక్కా పాంటు చించుకోవడం, చెప్పులు, పర్సులు లాంటివి పారేసుకోవడం, ఓ నటి ఆత్మ హత్య చేసుకుంటే, ఆమె అభిమాని కూడా అలాగే ఆత్మహత్య చేసుకోవడం లాంటివన్నీ మనకు బాగా పరిచయమున్న సర్వ సాధారణ విషయాలీ రోజుల్లో. అయితే ఈ వెర్రి క్రేజ్-అన్ని దేశాలలోనూ, ఈ ప్రపంచమంతటా వుంది.

★ 1930 ప్రాంతాల్లో అపుడపుడే పిల్లవేషాలు వేస్తున్న ఆ రోజుల్లో 'షెర్లీ టెంపుల్' ఫాన్ క్రేజ్ మీద తన అభిప్రాయం చెపుతూ ఇలా అందొకసారి, "ప్రతీ ఏడాదీకీ క్రిస్మస్ పండగకి వస్తాడన్న సాంటాక్లస్ క్రిస్మస్‌తాత - అమ్మ చెప్పగా నమ్మేదాన్ని. కానీ ఓ సారి క్రిస్మస్ రోజున నన్ను వెతుక్కుంటూ డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లో సాంటాక్లస్ నా దగ్గర ఆటోగ్రాఫ్ తీసుకున్నాడు" షెర్లీ టెంపుల్ 1940లో అంటే తన పదహారు ప్రాయంలో ఎంతో మంది రాజకీయవేత్తల్ని మిలియనీర్లనీ తన అందంతో, నటనతో పిచ్చెత్తించింది.

★ అభిమానులపట్ల ఆటోగ్రాపులకి ముభావంగా వుండే 'పాల్ న్యూమన్' ఇలా చెప్తాడు.

"నేను చాలా పొగరు నటుడని అందరూ అంటారు నేను ఆటోగ్రాపులు ఇవ్వనపుడల్లా."

"బాత్రూముల్లోను, రాత్రివేళ భోజనం చేస్తున్నపుడు ఆటోగ్రాపుల కోసం ఆయన్ని ఇబ్బంది పెట్టడం, మా వారికి నచ్చదు" అంటుంది "పాల్" భార్య 'జోన్నీ వుడ్ వర్డ్.'

★ అభిమానుల ఆటోగ్రాపులకి చేసి చేసి విసుగుచెందిన ప్రముఖ గాయనీ, నటీ 'బార్బరా స్ట్రెయిసాండ్' ఓ అద్భుతమయిన అయిడియాని కనిపెట్టింది. శుభ్రంగా ఇందుకుగాను ఓ నమ్మకమైన సెక్రటరీని కేటాయించుకుంది. తన సంతకాన్ని ఓ రబ్బరు స్టాంపు చేసి పారేసి ఆ సెక్రటరీకి అందించింది. అభిమానంతో పరిగెట్టుకొచ్చిన అభిమానులకి, విసుగులేకుండా ఆ సెక్రటరీ శ్రద్ధగా వారి చిన్నచిన్న బుక్కుల నిండా ముద్రల్ని కొట్టి పంపిస్తూ వుంటుంది ఎంచక్కా

★ గాయని 'లిన్స్పెడిపాల్' తన మగ అభిమానుల విషయంలో కలిగే బాధని భరించేలేక హాలీవుడ్ నటుడైన 'జేమ్స్ కోబర్న్' (స్కై రైడర్స్) అనే స్థూలకాయుణ్ని వెంటబెట్టుకుని తిరిగేది. వాంతోటి రాత్రిపూట తను ఇంటికి పోతున్నప్పుడు వెనకాలే వచ్చే అభిమానులు. రౌడీల వెంబడింపుల నించి తప్పించుకున్నా నంటుంది.

★ ఫ్రాన్సు దేశపు ప్రముఖ నాట్యతార "స్యూమెన్ హెనిక్" తన నాట్యంతో ఎంతోమంది ప్రేక్షకుల అభిమానాన్ని సంపాయించుకుంది. ఒకనాటి డాన్సు సీక్వెన్సుకు అనుగుణంగా వెంట వెంటనే డ్రస్సులు, గ్రీను రూంలో మార్చుకుంటున్న ఈ తార తమకు కేటాయించిన మేకప్ రూములో వున్న, వో తెరకింద చాలాసార్లు ఓ జత మగ బూట్లను చూసింది. తన బట్టలను మార్చుకుంటూ ఈ అనుమానాన్ని మరో తోటి నర్తకితో చెప్పినపుడు "అబ్బే, ఏవీ లేదు ఎవరో వదిలేసి వెళ్ళిపోయారులాగుంది. కావాలంటే చూడు పిచ్చిదానా!" అని బూట్లను లాగపోయిన ఆ నర్తకి తెరవెనుకున్న భారీవ్యక్తిని చూసి మూర్ఛపోయినంత పని చేసింది. తీరా పోలీసులు వగైరా గొడవతో బయటకు నెట్టించబడ్డ ఆ వ్యక్తి ఎవరితోనో పందెం కట్టేను వదిలేయండని ప్రాధేయపడేడుట.

★ అత్యద్భుత గాయనీ, సెక్స్

సుహాసిని, చిరంజీవి 'మంచుపల్లకి'



మురళీమోహన్ 'ఆంధ్ర కేసరి'



నా ట్య తా ర "డోలీపార్టన్"కి ఎంతోమంది అభిమానులు బహుమతులు పంపుతూ వుండేవారు. వోనాటి పొద్దుటే డోలీ గుమ్మం తలుపు తట్టి "అమ్మగారూ. అరబ్ షేక్‌గారు మీకీ రోల్స్ రాయిస్ బహుమానంగా ఇచ్చి రమ్మన్నారు అదిగో కారు. ఇవిగో దాని తాళంచెవులు. అయ్యగారు మిమ్మల్ని మీకు వీలైనపుడు భోజనానికి ఆహ్వానించేరు" అని ఓ అరబ్బీ సెలవిచ్చేడు. అరబ్ షేక్ ప్రవర్తనలో ఏమాత్రం సహజమైన అభిమానం, ప్రేమ లేవన్న ఉద్దేశంతో డోలీ కారుని తిరిగి అతనికే ఇచ్చేసానంటుంది.

★ఒకసారి హార్ట్‌ఎటాక్ అన్న అనుమానంతో ఆస్పత్రిలో చేరిన "బర్ట్ రెనాల్డ్స్"కి వో వింతైన అనుభవం జరిగింది. బాధతో సతమతమవుతున్న రెనాల్డ్స్ పక్కనేవున్న ఓ అందమైన నర్సుని పిలుస్తూ, "నేనిక బతికేటట్టు లేను. విపరీతమైన నొప్పులుగా వున్నాయి" అని చెప్పేడుట. వెంటనే ఆ నర్సు ఖంగారు పడకుండా తన జేబులో వున్న వో పుస్తకం తీసి రెనాల్డ్స్‌ని ఆ సమయంలో ఆటోగ్రాపు చెయ్యమని కోరిందట. "బహుశా ఒకవేళ నేను ఆ క్షణంలో పోతే తన ఆఖరి సంతకం దక్కదన్న భయంతో" ఆ నర్సు అలా ప్రవర్తించిందంటాడు రెనాల్డ్స్.

★అభిమానులతో విసుగెత్తిపోయిన "మిక్ జాగర్" ఎక్కడైనా పారిపోదామన్న అయిడియాతో స్విట్జర్లాండు ప్రకృతి వాతావరణపు కొండలకేసి వెళ్ళేడు ఒకసారి. మిక్‌ని గుర్తుపట్టిన ఓ వృద్ధ యాత్రిక బృందం. అతనికోసం వెంబడించేరు. దాంతోటి మిక్, వెనకాల మిక్ అభిమానులు దాదాపు ఆరుగంటలసేపు స్విస్ కొండల్లో పరిగెత్తేరుట.

★అభిమానులు వెంటబడటం, ఆటోగ్రాపులు అడగటం, ఎక్కడపడితే అక్కడ ఇంటర్వ్యూలు లాంటి బాధలనించి ఎంచక్కా తప్పించుకుంటున్నాను హాయిగా అని అంటాడు "క్లింట్ ఈస్ట్‌వుడ్." ఎపుడైనా బయటకు వెళ్ళాల్సి వచ్చినపుడు, ఇంట్లో పిల్లలు సినిమా అని గొడవచేసి బయలుదేరినపుడు, వీక్‌ఎండ్స్‌కి, కళ్ళకి ఓ పాతకాలపు నల్ల కళ్ళద్దాలు, మూతికి ఓ వింతరకం మీసం, గెడ్డం తలకి పూర్వీకుల నాటి బేస్‌బాల్ టోపీ, మట్టిగొట్టుకుపోయిన ఫేడెడ్ డెనిమ్‌తోటి బయటకు వస్తాడుట. "ఈ భయంకరమైన డ్రస్సులో నన్ను గుర్తుపట్టి ఇబ్బంది పెట్టేవారు అస్సలు ఎక్కడికి వెళ్ళినా వుండరోచ్" అని అంటాడు.

✻ ✻ ✻

కాజల్‌కిరణ్ 'ఏక్ బార్ చలేఆవో'




శోభన్‌బాబు
'ప్రేమమూర్తులు'

# న్యూస్ రీల్

## తారల పారితోషికంపై సీలింగ్

### —ముఖ్యమంత్రి భవనం

ప్రోత్సాహిక కళాకారుల కోసం థియేటర్ల నిర్మాణం ఇత్యాది కార్యక్రమాలకు ఎంతగానో కృషి చేస్తున్న మద్రాసులోని సినీ కళాకారుల చారిటీ ట్రస్ట్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల రూపాయలని విరాళంగా ఇస్తుందని" అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్ గారు.

స్థానిక వుడ్‌లాండ్స్ హోటల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికయిన భవనం వెంకట్రాం మద్రాస్ వచ్చిన సందర్భంలో ఆయనకు అభినందన సభను ఏర్పాటు చేసి నిర్మాతలు, స్టూడియో అధినేతలు, కళాకారులు, సాంకేతిక నిపుణులు, పాత్రికేయులు పరిశ్రమ హైదరాబాద్‌కు తరలి రావడంపై సూచనలుచేసి, తమ సాధక బాధకాలను విన్నవించుకున్నారు.

నాటి సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ డి.వి.యస్. రాజు మాట్లాడుతూ పరిశ్రమ హైదరాబాద్‌కు పోవాలంటే పరిశ్రమలోని ప్రతి వ్యక్తి కొంత త్యాగం చెయ్యాలని, ఇదివరకు మంత్రుల్లా కాకుండా శ్రీ భవనం వెంకట్రాం గారు పరిశ్రమను తెలుగు రాష్ట్రానికి తరలించే విషయాన్ని తొందరగా పరిశీలించాలని, అందుకు ముఖ్యమంత్రికి సినీ పరిశ్రమనుండి అన్నివిధాలా సహకారం లభిస్తుందని అన్నారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ 'తారలు తమ పారితోషికాలని లక్షల కొద్దీ పెంచేస్తున్నారని దాన్ని తగ్గించుకుని వారికివారే సీలింగ్ విధించుకోవాలనీ లేకపోతే ఆ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకునే అవకాశం వుందని, సబ్సిడీ విషయంలో, ప్రాంతీయ సెన్సారింగ్ కార్యాలయం విషయంలో, కన్నడ రాష్ట్ర ప్రభుత్వం అవలంభించే పాలసీ మన రాష్ట్రంలో ప్రవేశపెట్టే విషయంలో, తారల ఇన్‌కంటాక్స్ విషయంలో తాను తోటి మంత్రులతో చర్చలు జరిపి నిర్ణయాలు తీసుకుంటానని, అంటూ 'ఈ ఏడాదినుండీ జాతీయ సమైక్యతా భావాల్ని పెంపొందించే ఉత్తమ చిత్రాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక బహుమతిని ఇస్తుందని ప్రకటించారు.

మంత్రులు పాలడుగు వెంకట్రావు, కోనేరు రంగారావు, చంద్రబాబునాయుడు, ఈశ్వరరెడ్డి, భాట్టం శ్రీరామ్మూర్తి, అంతర్జాతీయ తెలుగు సంస్థ అధ్యక్షులు వందేమాతరం రామచంద్రరావు, బి. నాగిరెడ్డి, ఎల్. వి. ప్రసాద్, పుల్లయ్య, దుక్కిపాటి మధుసూదనరావు, యం. యస్ రెడ్డి, కృష్ణంరాజు, కృష్ణ, జగ్గయ్య, షావుకారు జానకి, కాంచన, గుమ్మడి, మురళీమోహన్, ప్రభ, మాధవి, గిరిబాబు, సత్యనారాయణ, మొదలయిన సినీ ప్రముఖులు హాజరయ్యారు.

అంతకుముందు షావుకారు జానకి స్వాగతం పలికారు. నిర్మాతల మండలి అధ్యక్షులు యం.యస్. రెడ్డి వినతి పత్రాన్ని చదివారు. సినీ కళాకారుల సంస్థ అధ్యక్షులు కృష్ణంరాజు మరో వినతిపత్రాన్ని చదివారు. యస్. పి. శైలజ ప్రార్థనతో ప్రారంభమైన నాటి సభ రంజిత్‌కుమార్ వందన సమర్పణతో ముగిసింది.

## మద్రాసు సినీ జర్నలిస్టులతో ముఖ్యమంత్రి భవనం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం మద్రాసుకు వచ్చిన సందర్భంగా, మద్రాసులో తెలుగు ఫిలిం జర్నలిస్ట్స్ అసోసియేషన్ సభ్యులందరూ ఏప్రిల్ 20వ తేది నాడు ఉదయం పది గంటల ముప్పయి నిముషాలకు హోటల్ వుడ్‌లాండ్స్‌లో కలిశారు.

తొలిసారిగా ముఖ్యమంత్రిగా తెలుగు జర్నలిస్టులతో కలిసి ముచ్చటించడానికి యేతెంచిన ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్‌కి జర్నలిస్టుల తరఫున శ్రీ గిడుగు రామారావు హృదయపూర్వక స్వాగతం పలికారు.

తెలుగు ఫిలిమ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ మోహన్‌కుమార్ ముఖ్యమంత్రిని పూలమాలాంకృతులనుచేసి, పట్టు శాలువతో సన్మానించారు.

ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ మాట్లాడుతూ, "జర్నలిస్టులను కలుసుకోడం తనకెంతో ఆనందంగా వుందని, త్వరలో సినీ పరిశ్రమకు కావల్సిన అన్ని హంగులుగల కాంప్లెక్స్ ఒకటి హైదరాబాదులో ఏర్పాటు చేస్తున్నాం. అక్కడే మీకు కాలనీ కట్టుకోడానికి తగినంత


'యువచిత్ర' మూడవ చిత్రం ప్రారంభంనాడు శ్రీదేవి, కృష్ణంరాజులపై క్లాప్ చేస్తున్న దాసరి.



సహాయం చెయ్యగలను గాని, మద్రాసులో నిర్మించదలుచుకున్న కాలనీకి తనేమీ సహాయం చెయ్య లేనని, ఈ విషయమై తమిళనాడు ముఖ్యమంత్రితో రికమెండ్ మాత్రం చెయ్యగలనని అన్నారు.

ప్రాంతీయ సెన్సారింగ్ గురించి, జర్నలిస్టులు ప్రకటించిన అభిప్రాయాలతో ముఖ్యమంత్రి ఏకీభవిస్తూ, ఈ విషయమై తాను కేంద్ర సమాచారశాఖామాత్యులు శ్రీ వసంతసాథేతో మాట్లాడగలనని, త్వరలోనే అనుకూలమైన నిర్ణయం తీసుకురాగలనని అన్నారు.

తెలుగు ఫిలిం జర్నలిస్టుఅసోసియేషన్ సెక్రటరీ శ్రీ అర్జున్‌రావు వందన సమర్పణ చేశారు.



సుమలత, చిరంజీవి, 'శుభలేఖ'

# న్యూస్‌రీల్

## కేంద్రానికి దాసరి విజ్ఞప్తి

సినిమా వ్యాపారాన్ని కేంద్ర ప్రభుత్వం 'పరిశ్రమ'గా గుర్తిస్తే జాతీయం చేయబడిన బ్యాంకుల ద్వారా ఆర్థికసహాయాన్ని పొంది క్వాలిటీ చిత్రాలను నిర్మించడానికి సౌకర్యం కల్పించినట్లవుతుందని ప్రముఖ దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు యిటీవల చెప్పారు దక్షిణ భారత చలనచిత్ర దర్శకుల కార్యాలయంలో.

"ఈ వ్యాపారాన్ని 'పరిశ్రమ'గా గుర్తించకపోవడం వల్ల బ్యాంకులనుంచి రుణ సౌకర్యం లభించడంలేదని- సినిమాకి పరిశ్రమగా గుర్తింపు వస్తే ఇతర పరిశ్రమలవలెనే ఈ పరిశ్రమకు కూడా బ్యాంకులనుంచి ఋణాలు మంజూరవుతాయనీ ఆయన అన్నారు. అనిశ్చిత స్థితిలో వున్న నటీనటులు, సాంకేతిక నిపుణుల కొరకు ప్రభుత్వం ఒక ప్రత్యేక ఆదాయపు పన్ను విధానాన్ని రూపొందించాలని అదివారికెంతో ఉపయోగకారిగా వుంటుందనీ కూడా చెప్పారాయన.

అవార్డు పొందిన చిత్రాలకు అయిన వ్యయాన్ని నిర్మాతలకు ప్రభుత్వం యిస్తే అది వారికెంతో ఉత్సాహాన్నిచ్చి తద్వారా క్వాలిటీ చిత్రాలు ఉద్భవిస్తాయని శ్రీదాసరి చెప్పారు

1982 సం॥రానికి దక్షిణ భారత చలనచిత్రదర్శకుల సంఘానికి యీ దిగువ వారు ఎన్నికయ్యారు. దాసరి నారాయణరావు (ప్రెసిడెంట్), ఎం భీమేశ్వరరావు (జనరల్ సెక్రటరీ), ఎమ్. నాగేశ్వరరావు, ఎ. మణి (వైస్ ప్రెసిడెంట్స్), మోహన్‌గాంధీరామన్ (ట్రెజరర్) ఎన్. గోపాలకృష్ణ, సి. ఏ. ఆనందన్, సాజన్‌అంచల్, ఎం. కె. మూర్తి (సంయుక్త కార్యదర్శులు)

## మేలో శుభలేఖ

ప్రశాంతి క్రియేషన్స్ 'శుభలేఖ' పక్షచిత్రం మేలో విడుదల కానున్నది.

నేటి సమకాలీన సమాజ సమస్యల్ని యితివృత్తంగా ఎన్నుకుని చిత్రీకరించిన యీ చిత్రంలో యువతరం నాయకుడు చిరంజీవి ఒక ప్రత్యేక తరహా పాత్ర పోషించారు. తక్కిన ముఖ్య పాత్రలలో సుమలత, తులసి సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, కృష్ణచైతన్య, రాళ్ళపల్లి వున్నారు.


పూర్తిగా వైజాగ్, హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో నిర్మించబడిన యీ చిత్రానికి మాటలు : గొల్లపూడి, ఛాయ : లోక్‌సింగ్, నృత్యం : శేషు సహకార దర్శకత్వం : నండూరి విజయ్, నిర్మాత : వి. వి. శాస్త్రి.


## యువచిత్ర మూడవ చిత్రం

'సీతామాలక్ష్మి', 'గోరింటాకు' వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన నిర్మాత శ్రీ కె. మురారి తమ మూడవ చిత్రాన్ని యిపుడు రాజమండ్రి పరిసర ప్రాంతాలలో కె రాఘవేంద్రరావు దర్శకత్వంలో ప్రారంభించారు.

ఏప్రిల్ 11వ తేదీన రాజమండ్రికి 10 కి. మీ. దూరానగల

ముఖ్యమంత్రి అభినందన స





'శ్రీరామ ధ్యానసాగరము'. ఎల్. పి. రికార్డుల విడుదల సందర్భంగా

గుమ్మళ్ళ దొడ్డిలో షూటింగ్ ప్రారంభించారు. ముహూర్తపు షాట్ కృష్ణంరాజు, శ్రీదేవిలపై తీశారు. ప్రముఖ దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు క్లాప్‌కొట్టగా లక్ష్మీ ఫిలింస్ అధినేత శ్రీ కె. జగదీశ్ చంద్రప్రసాద్ కెమెరా స్విచాన్ చేశారు.

తొలి షెడ్యూలులో కృష్ణంరాజు, శ్రీదేవి, రాధికలపై గుమ్మళ్ళదొడ్డిలోనూ, కోరుకొండ నరసింహస్వామి ఆలయంలోనూ, మారేడుమిల్లిలోనూ మూడు పాటలు చిత్రీకరించారు. రావు గోపాలరావు, ప్రభాకర్ రెడ్డి మరో రెండు ముఖ్య భూమికలు పోషిస్తున్న ఈ యువచిత్ర[illegible] మూడవ చిత్రానికి మాటలు : సత్యానంద్, పాటలు : ఆత్రేయ, సంగీతం : కె. వి. మహదేవన్, కళ : తోట, నృత్యం : తార, కూర్పు : జి. జి. కృష్ణారావు, సమర్పణ : కె. నరసింహంనాయుడు. జులైలో నిర్మాణం పూర్తిచేసుకునే యీ చిత్రానికి లక్ష్మీఫిలింస్ పంపిణీదార్లు. కెమెరా కె.యస్. ప్రకాష్.

## కృష్ణ-కృష్ణంరాజులతో అశ్వనీదత్

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వైజయంతి మూవీస్ పతాకంపై సి. అశ్వనీదత్ నిర్మించే నాలుగవ వర్ణచిత్రంలో కృష్ణ, కృష్ణంరాజు, శ్రీదేవి, జయప్రద ముఖ్య పాత్రధారులు.

ఆగష్టు 20 నుంచి సెట్స్‌కి వెళ్ళే యీ చిత్రానికి మాటలు : సత్యానంద్, సంగీతం : చక్రవర్తి కళ : భాస్కరరాజు, కూర్పు : కోటగిరి వెంకటేశ్వరరావు, కెమెరా : కె. యస్. ప్రకాష్. మొదటి షెడ్యూలు ఆగష్టు 20 నుంచి సెప్టెంబరు 10 వరకూ, రెండవ షెడ్యూలు అక్టోబరు 20 నుంచి 30 వరకూ జరుగుతాయి. నవంబరు 20 నుంచి 30 వరకూ జరిగే చివరి షెడ్యూలుతో నిర్మాణం పూర్తిచేసుకుని సంక్రాంతికి విడుదలవుతుంది.

## 'బొబ్బిలిపులి' రికార్డ్స్ సేల్స్‌లో రికార్డ్

విజయమాధవీ కంబైన్స్ పతాకంపై దాసరి నారాయణరావు దర్శకత్వంలో వడ్డే రమేష్ నిర్మించిన "బొబ్బిలిపులి" వర్ణచిత్రం గ్రామ్‌ఫోన్ రికార్డులు యస్. ఇ. ఎ. ద్వారా విడుదలయ్యాయి.

ఈ రికార్డులు విడుదలైన 24 గంటల్లో 26000 యూనిట్లు అమ్ముడుపోవడం దక్షిణ భారత చలనచిత్ర సంగీతంలోనే అపూర్వం. ఒక చిత్రం విడుదలకు ముందే రికార్డులు విడుదలైన ఒక్కరోజులో ఇన్ని రికార్డులు అమ్ముడుపోవడం గ్రామ్‌ఫోన్ రికార్డ్స్ చరిత్రకే రికార్డ్.

## కలవారి సంసారం

యస్.పి. వెంకన్నబాబు సమర్పణలో మహేశ్వరీ కంబైన్స్ పతాకంపై దోనేపూడి బ్రహ్మయ్య నిర్మిస్తున్న 'కలవారి సంసారం' వర్ణచిత్రానికి సంబంధించిన తొలి పాట రికార్డింగ్ ఏప్రిల్ 13వ తేదీ ఉదయం ప్రసాద్ రికార్డింగ్ థియేటర్‌లో జరిగింది. 'మచ్చలేని చందమా[illegible]' అన్న వేటూరి రాసిన యుగళగీతాన్ని బాలు, సుశీల పాడారు.

కృష్ణ, సుధాకర్, గిరిబాబు, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, సాక్షి రంగారావు, శ్రీ[illegible], పండరీబాయి, సూర్యాకాంతం, అత్తిలి లక్ష్మి, రూపస్రీ, పి. ఆర్. వరలక్ష్మి, నిర్మల ముఖ్యపాత్రలు పోషించే యీ చిత్రానికి రచన : డి.వి. నరసరాజు, సంగీతం: కె.వి. మహదేవన్, కళ: భాస్కరరాజు, కూర్పు: వి. జగదీష్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కె. యస్. రామిరెడ్డి.

## సుచిత్ర యింటర్‌నేషనల్

'మా భూమి' వంటి ఉత్తమ చిత్రాన్ని అందించిన చైతన్య చిత్ర యింటర్‌నేషనల్ వారు తమ అనుబంధ సంస్థ సుచిత్ర యింటర్

దిక నలకరించిన సినీ ప్రముఖులు, మంత్రులు. ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి భవనం వెంకట్రాం



# న్యూస్ రీల్



కిలవారి సంసారం పాటల రికార్డింగ్ సందర్భంలో

నేషనల్ పతాకంపై చిత్రకారుడి జీవన విధానాన్ని చిత్రంగా రూపొందిస్తున్నారు.

ఏప్రిల్ 17న హోటల్ అశోకాలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో దర్శకుడు బి. నరసింగరావు మాట్లాడుతూ 'చిత్రకారుడు ప్రధాన పాత్రగా, అతనిసామాన్య జీవనం, అతని చుట్టూ వుండే వాతావరణం, పరిసరాలు, కళ పట్ల అతని చిత్తశుద్ధి, ఆశానిరాశలమధ్య చిత్రకారుడి జీవితం, అతని అంతరంగంలోని చీకటి వెలుగులు, అతని శ్రేయస్సుకోరే స్నేహితులు, ఈర్ష్యపడే యితర చిత్రకారులు, చిత్రకళా ప్రపంచంలోని చేదు నిజాలు, అతన్ని క్రమంగా మేలుకొలిపే శక్తులు, తనని తను కాపాడుకుంటూ చిత్రకారుడిగా ఉచ్ఛస్థితికి చేరాలనే అతని తపన. వీటన్నిటిమధ్య అతనుపడే ఆవేదన, వీటన్నిటినీ విపులంగా తెలియజెప్పే నవ్య కథాంశం, ఆర్ట్ ఉద్దేశ్యమేమిటి అని తెలియజెప్పే చిత్రంగా నిర్మిస్తున్నామని' తెలియజేసారు.

బి. నరసింగరావు, నారాయణరావు, సాయిచంద్, కాకరాల, ఆర్టిస్టు చంద్ర యింతవరకు ఎన్నికైన తారాగణం.

మే 7న షూటింగ్ ప్రారంభించి జూన్ 4తో చిత్రీకరణ పూర్తి చేస్తామని. ఎక్కువభాగం అవుట్‌డోర్‌లోనే చిత్రీకరణ జరిగే యీ చిత్రం ఒకే షెడ్యూల్‌తో పూర్తవుతుంది.

కెమెరా-వేణుగోపాల్ తక్కర్ సంగీతం-పి. పి. వైద్యనాధన్, ఎడిటర్-డి. రాజగోపాల్. ఆర్ట్-వైకుంఠం. స్క్రీన్‌ప్లే రచన-యస్. యమ్. ప్రాణ్‌రావు. దేవీప్రియ. బి. నరసింగరావు. ఉప్పల నరసింహం. ప్రొడక్షన్ డిజైనర్-జి. రవీంద్రనాధ్. నిర్మాత-కె. వెంకటేశ్వరరావు. దర్శకత్వం-బి. నరసింగరావు.

## పార్వతి మళ్ళీ పుట్టింది

ప్రముఖ దర్శకుడు యన్. గోపాలక్రిష్ణ సమర్పించు సరోజినీదేవి ఆర్ట్స్‌వారి 'పార్వతి మళ్ళీ పుట్టింది' చిత్రం ప్రెస్ మీట్ ఏప్రిల్ 20న హోటల్ అశోకాలో జరిగింది.

'కమలహాసన్, శోభ, విధుబాల, సోమన్ ముఖ్య పాత్రలు పోషించిన మళయాల చిత్రం 'ఓర్మకల్ మరుక్కుం'ను తెలుగులో 'పార్వతి మళ్ళీ పుట్టింది'గా డబ్ చేసామన్నారు, చిత్ర సమర్పకులు యన్. గోపాలక్రిష్ణ.

ప్రేమ, పునర్జన్మల పైన నిర్మించిన యీ చిత్రం కేరళలోని అందమైన ప్రకృతిలో చిత్రీకరించారని, చిత్రంలోమొత్తంనాలుగు పాటలను నూతన గాయకుడు జగత్‌కుమార్, పి. సుశీల, రామకృష్ణ, శైలజ, వాణీజయరాం పాడారు.

మే మాసాంతానికివిడుదలయ్యే యీ చిత్రానికి పాటలు: గోపీ, సంగీతం: యం.యస్. విశ్వనాధ్, కెమెరా: మార్కుస్‌బార్లే, ఎడిటర్: సిలోన్‌మణి, కథ, దర్శకత్వం: కె.యస్. సేతుమాధవన్, నిర్మాత యన్. ఉష.


ఆగస్టులో హైదరాబాద్‌లో ప్రారంభమయ్యే 'త్రివేణీసంగమం' చిత్రానికిగాను కొత్తవాళ్ళను సెలక్ట్‌చేసి త్వరలో మిగతా వివరాలను ప్రకటిస్తాను' అన్నారు దర్శకుడు యన్. గోపాలక్రిష్ణ. ఈ చిత్రానికి చెరువు ఆంజనేయ శాస్త్రి మాటలు చేకూరుస్తున్నారు.

—వేణు

—వెంకటరావు

* * *

'సుచిత్రా యింటర్నేషనల్' దర్శకుడు బి. నర్సింగ్‌రావు



పోటీకి
ఫొటోలు
పంపడానికి ఆఖరు
తేదీ: మే 31

# సినిమా పత్రిక

## బాంబే డయింగ్

# అందాల పోటీ

## పోటీ నియమ నిబంధనలు

1. పోటీలో 16–22 మధ్య వయసుగల యువతీయువకులు మాత్రమే పాల్గొనాలి. 2. ఈ క్రింద ఇచ్చిన కూపన్ ఎ లో వివరాలు పూర్తిచేసి దాంతోపాటు ఒక పాస్‌పోర్టుసైజు (బస్ట్), ఒక కార్డుసైజు (ఫుల్) ఫొటో పంపించాలి. 3. ఎన్నిక హైదరాబాద్‌లో జరుగుతుంది. 4. ఎన్నికయినవారికి ఈ క్రింది బాంబేడయింగ్ షోరూమ్స్‌వారు బహుమతులు ఇస్తారు.

★ అన్నపూర్ణ, చిక్కడపల్లి, హైదరాబాద్
★ శ్రీలక్ష్మి, స్టేషన్ రోడ్ కొత్తగూడెం
★ పూర్ణచంద్ర, వై.వి. స్ట్రీట్, కడప
★ కల్యాణ్, ప్రకాశంరోడ్, ఖమ్మం
★ కుందన్స్ లక్‌డీకాపూల్, హైదరాబాద్.
★ లక్ష్మి, సుభాష్‌రోడ్, అనంతపూర్.
★ శారద, గాంధీరోడ్, తిరుపతి.
★ బిందియా, జవహర్ రోడ్, నిజామాబాద్.

## పాఠకులూ న్యాయనిర్ణేతలే.

ఈ పోటీకి మొదటి న్యాయనిర్ణేతలు పాఠకులే.

అందాల పోటీకి వచ్చిన ఫొటోలలో పోటీకి అర్హమైన కొన్ని ఫొటోలు (వారానికి రెండు) క్రింద ప్రచురిస్తాం. క్రింద ఇచ్చిన కూపన్ బి.లో పాఠకులు ఆ ఇద్దరికీ ఎన్ని మార్కులు ఇవ్వవచ్చునో? అడ్రస్‌తోసహా పూర్తిచేసి పంపించాలి.

## బహుమతులు

అందాల పోటీ విజేతలకు బాంబే డయింగ్-సినిమా పత్రిక తరపున ఆకర్షణీయమయిన బహుమతులు వుంటాయి.

అందాలపోటీ కార్యక్రమం రోజున, 'ప్రత్యక్షంగా చూసి మార్కులు వేసిన న్యాయమూర్తుల మార్కులతో, ఈ మార్కులు సమానంగా వచ్చినా, దగ్గర దగ్గరగావున్నా, ఆ పాఠకులకు 3 మంచి బహుమతులు వుంటాయి.



19. పి. అరుణ్ కుమార్
(ప్రొద్దుటూరు)



20. ఎ. పద్మావతి
(హైదరాబాద్)

ఇక్కడ కత్తిరించండి

సినిమా పత్రిక – బాంబే డయింగ్
అందాల పోటీ

పేరు ______________________
అడ్రసు ______________________
వయసు __________ ఎత్తు __________ బరువు __________

ఇక్కడ కత్తిరించండి

సినిమా పత్రిక – బాంబే డయింగ్
అందాల పోటీ
పాఠకుల మార్కులు


| మార్కులు 100కి |
| --- |
| |
| |

19. పి. అరుణ్ కుమార్
20. ఎ. పద్మావతి

పేరు ______________________
అడ్రసు ______________________

కొత్తసినిమా

# శుభలేఖ



జగన్నాథం ఓ సామాన్య మధ్య తరగతి కుటుంబీకుడు. జానకిమ్మ ఆయన కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న భార్య. పెద్ద కూతురు ఎం. ఏ. చదువుకొని అదే ఊళ్ళో కాలేజీలో ట్యూటర్‌గా పనిచేస్తోంది. రెండో కూతురు లక్ష్మి అదే కాలేజీలో చదువుకుంటున్న గడుగ్గాయి. పిల్లలిద్దర్నీ యింటివాళ్ళనుచేసేస్తే బరువు తగ్గిపోతుందనుకున్న జగన్నాథం పల్లెటూర్లో తనకున్న పిత్రార్జితం బంగారంలాంటిపొలం తన బావమరిది కేశవరావు ద్వారా తెగనమ్మి పెద్దమ్మాయి పెళ్ళి కోసం సలభై వేలు సిద్ధపరిచాడు.

అంకెల ఆదిశేషయ్య ఆ పట్టణంలో మోతుబరి. పేరు మోసిన కౌన్సిలర్. అంతేకాక కాలేజీ సెక్రటరీ జీవకారుణ్యసంఘ గౌరవాధ్యక్షుడు- యిత్యాది పదవుల్లో ఉన్నాడు. గురునాధం ఆయనకు తాళంవేసే సెక్రటరీ. బి.ఇ చదువుకొని ఇంజనీరింగ్ కాంట్రాక్టర్‌గా ఉన్న మోహన్, యం. బి. బి. ఎస్ చదువుకున్నా పాప్ మ్యూజిక్‌తోనే రోజల్లా కాలక్షేపంచేసే మురళీ ఆదిశేషయ్య యిద్దరి సంతానం. మగ పిల్లలంటేనే ప్లస్సులని తలచే ఆదిశేషయ్య కొడుకులిద్దరూ ఊహ్మెరుగ పద్దప్పుడే చెరో నాలుగు లక్షలా ఖాతా పుస్తకాల్లో జమ రాసేసుకున్నాడు.


మూర్తి ఆ పట్టణంలో పేరు మోసిన స్టార్ హోటల్లో సర్వర్‌గా పనిచేస్తూ బి.ఏ. డిగ్రీకోసంమూడేళ్ళుగా కుస్తీ పడుతున్న యోధుడు. పనీపాటతోపాటు ఆటా పాటా కూడా తెలిసిన ఉద్దండ పిండం. అందరితో మంచిగా ఉంటూ అందరి మంచిచెడ్డలు చూస్తూతను చేస్తున్న వృత్తినే గౌరవించుకునే గుణం కలవ్యక్తి. తనకు తెలిసిన సుజాతకు ఆదిశేషయ్య పెద్ద బ్బాయితో పెళ్ళి కాబోతోందని తెలిసి ఎంతో సంబరపడిపోయి హృదయపూర్వకంగా ఆమె అదృష్టానికి అభినందిస్తాడు. ఆ పెళ్ళి చూపుల సమయంలో తానే స్వయంగా కాఫీ ఫలహారాలు సప్లయ్ చేస్తాడు.

పెళ్ళిచూపులు ప్రారంభం అయ్యాయి. నోరూ వాయీ లేని కొడుకుని పక్కన పెట్టుకొని గురునాధం ఆసరాతో ఆదిశేషయ్య వేలంపాట ప్రారంభిస్తాడు. మూడు లక్షల కట్నం- ఎంబాసిడార్ కారు, అమెరికా ట్రిప్పు ఇత్యాదికోరికలుకోరతాడు. అంత స్తోమతలేని జగన్నాథం గుటకలు మ్రింగుతాడు. అంత వరకు ఓపికతో కూర్చున్న సుజాత ఒక్కసారి ఉగ్రురాలై ఎదురు తిరుగుతుంది. కట్నాలు- లాంచనాలు రివాజుకాదని, పురుషాధిక్యతతో పబ్లిగ్గా చేస్తున్న దోపిడీ అని కట్నం ప్రసక్తి లేకుండా తనను జీవితాంతం స్వశక్తితో పోషించగల ఏ కూలీవాడో, రిక్షావాడో, హోటలు సర్వరో-ఎవరో ఒకర్ని కట్టుకోవడానికి యీనాటి ఆడపిల్ల సిద్ధంగా ఉంది గానీ ఒక వెన్నుపూస లేని వెధవతో కాపురం చెయ్యడానికి సిద్ధంగా లేదని నలుగుర్లో దులిపేస్తుంది. ఉగ్రుడయిపోయిన ఆదిశేషయ్య వెంటనే ఆ అమ్మాయి చేస్తున్న ట్యూటర్ ఉద్యోగం ఊడపీకేస్తాడు. మూర్తి మాత్రం ఆమె చేసిన పని నూటికి నూరుపాళ్ళు రైటని ఆమె సాహసానికి పూర్తి వత్తాసు ప్రకటిస్తాడు ఆమెకు మరో ఉద్యోగంచూపించే బాధ్యత భుజానవేసుకుంటాడు.

ఆ పట్టణంలో జరుగుతున్న సన్మానసభలో ఆదిశేషయ్య నిజస్వరూపం బయటపెట్టి మూర్తి తన బృందంతో ఆయన్ని అవమానం పాలుచేస్తాడు. ఫలితంగా వంటినిండా గాయాలతో ఆసుపత్రి పాలవుతాడు. తన కారణంగా కష్టాల్లో యిరుక్కున్న మూర్తిని సుజాత పరామర్శిస్తుంది.

మూర్తి సుజాతలు ఒకరిపట్ల





స్తారు. వీరుకాక సాక్షి, నిర్మల, అనుపమ, వంకాయల, హేమ సుందర్, జిత్ మోహన్ నటిస్తున్నారు.

కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: కె. విశ్వనాధ్, నిర్మాత: వి. వి. శాస్త్రి, సమర్పణ : అల్లురామలింగయ్య, సంగీతం : కె. వి. మహదేవన్, మాటలు : గొల్లపూడి, ఫొటోగ్రఫీ: లోక్ సింగ్, పాటలు: వేటూరి, మేకప్: జయకృష్ణ.

✻ ✻ ✻

ఒకరు కనబరుచుకునే సహానుభూతిని తప్పుగా అర్థంచేసుకున్న జగన్నాధం బావమరిది కేశవరావు ఏనాడో నిర్ణయించుకున్నా రెండో కూతురు లక్ష్మిని కోడలుగా చేసుకోడానికి నిరాకరిస్తాడు. సుజాత ప్రవర్తనవల్ల విరక్తిచెందిన తల్లిదండ్రులు ఆమెను యింటి నుండి పొమ్మంటారు. ఆ సమయానికి అక్కడికివచ్చిన మూర్తి ఆత్మాభిమానం గల సుజాతకు అన్ని అర్హతలు ఉన్న యోగ్యుడయిన వ్యక్తికి కట్నం ప్రసక్తి లేకుండా తాను పెళ్లి చేస్తానని ఆమెను తీసుకుని హైదరాబాద్ బయల్దేరతాడు.

తన అక్కకు జరిగిన అన్యాయాన్ని కళ్ళారా చూసిన ఆదిశేషయ్యగారి రెండో అబ్బాయి మురళిని వల్లో వేసుకుని పెళ్ళికి తీసుకొస్తుంది. లక్ష్మితో పెళ్ళి జరగకపోతే సముద్రంలోకి దూకి చస్తానని తన చావుకి తండ్రే కారణమని అన్ని పోలీస్ స్టేషన్‌లకు ఉత్తరాలుకూడా సిద్ధం చేస్తాడు మురళి. గత్యంతరంలేక జగన్నాధంతో కాళ్ళబేరానికొచ్చి నలభై వేల కట్నానికే దిగజారి పెళ్ళి చేస్తాడు ఆదిశేషయ్య.

పెళ్ళయిన రాత్రే హైద్రాబాద్ అక్క దగ్గరకు వెళ్ళిపోతుంది లక్ష్మి. చిల్లర భీమశంకరం అనే లాయర్ ద్వారా తన భర్తను ఇరవై నాలుగు గంటల్లో తనకు అప్పజెప్పాలని నోటీసు ఇస్తుంది. రెండు కుటుంబాలవారూ హైద్రాబాద్ చేరుకునేసరికి అక్కడ మూర్తి సుజాతకు ఆల్విన్ కంపెనీలో పర్సనల్ ఆఫీసర్ ఉద్యోగం చూడ్డమేకాక ఆ కంపెనీ మార్కెటింగ్ మేనేజర్ రావుగారితో ఆమెకు వివాహపు ఏర్పాటుకూడా చేస్తుఉంటాడు. మూర్తి యొక్క విశాల హృదయానికి, గొప్పతనానికి ప్రతిఒక్కరూ ఆనందపడతారు.

ఆ తర్వాత ఏమవుతుందో....

కె. విశ్వనాధ్ దర్శకత్వంలో ప్రశాంతి క్రియేషన్స్‌వారి 'శుభలేఖ' చిత్రంచూసి తెలుసుకోండి.

జగన్నాధంగా రమణమూర్తి, జానకమ్మగా పుష్పలత, సుజాతగా సుమలత, లక్ష్మిగా కుమారితులసి, అంకెల ఆదిశేషయ్యగా సత్యనారాయణ, మోహన్‌గా గిరీష్,

మురళిగా సుధాకర్ అనే నూతన నటుడు, గురునాధంగా రాళ్ళపల్లి, చిల్లర భీమశంకరంగా అల్లురామలింగయ్య, రావుగా అరుణకుమార్ అని మరో నూతన నటుడు మూర్తిగా సరికొత్త తరహాపాత్రలో చిరంజీవి కనిపి



## సరికొత్త సినిమా పజిల్

**సినిమా పత్రిక** **సినిమా పత్రిక**

# బహుమతి రు. 500

సినిమాలపై అభిరుచిని పెంపొందించడానికి 'సినిమా పత్రిక' పాఠకులకు ఒక సరికొత్త 'సినిమా పజిల్'ను ప్రవేశపెడుతున్నాము.

ప్రతి పాఠకుడూ ప్రేక్షకుడేగనక సంభాషణలు,పాటలు గుర్తుపెట్టుకుంటే ఈ పజిల్‌ను పూర్తి చెయ్యడం చాలాసులభం.

ఈ క్రింద కొన్ని మాటలు ఇచ్చాము. ఈ మాటలు విడుదలైన చిత్రాలకు సంబంధించినవై వుంటాయి. ఈ మాటలు ఏ చిత్రంలోవి? ఎవరన్నారు? ఈ వివరాలు క్రిందగళ్ళలో పూర్తిచేసి పంపించాలి. పజిల్ పూర్తిచెయ్యడానికి మరింత సౌకర్యం కోసం సంభాషణలున్న చిత్రాల పేర్లు, నటీనటుల పేర్లు కూడా క్రింద ఇచ్చాము. మీరు చెయ్యవలసిందల్లా—ఈ మాటలు ఏ చిత్రంలో ఎవరన్నారో ఎన్నిక చెయ్యడమే! ఆల్ కరెక్టుగా రాసినవారికి రు. 500 బహుమతి వుంటుంది. ఎక్కువమంది ఆల్‌కరెక్టుగావస్తే బహుమతి మొత్తాన్ని పంచుతాము.

కూపన్ తప్పనిసరిగా పంపించాలి. ఒక్కొక్కరు ఎన్ని కూపన్‌లైనా పంపించవచ్చు. పోస్టులో పోయిన వాటికి మేము బాధ్యులముకాము. గడువు తేదీదాటిన తర్వాత మా ఆఫీసుకువచ్చిన కూపన్‌లు అంగీకరించము. కూపన్ పెన్నుతో స్పష్టంగా పూర్తిచెయ్యాలి. కొట్టివేతలు తుడిపివేతలు వుండరాదు.

డక్కన్‌క్రానికల్ గ్రూప్ ఆఫ్ పబ్లికేషన్స్‌లో పనిచేస్తున్నవారు, వారికి సంబంధించినవారూ ఈ పజిల్ పూర్తి చెయ్యడానికి అనర్హులు.

బహుమతిపై తుది నిర్ణయం ఎడిటర్‌దే. ఈ విషయంపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం వుండదు. ఈ పజిల్‌ను పాఠకులంతా సద్వినియోగం చేసుకోవాలని మనవి.

కవర్‌మీద ఎడిటర్, సినిమాపజిల్ 36 సరోజినిదేవిరోడ్, సికింద్రాబాదు-500 003 అని తప్పకుండా రాయాలి.

---

ఎంట్రీ ఫీజు లేదు ఎన్నికూపన్‌లైనా పంపించవచ్చు.

---

— — — — ఇక్కడ కత్తిరించండి — — — —

**సినిమా పజిల్ నెం 12 కూపన్‌లు చేరడానికి ఆఖరు తేది మే 13**

ఇక్కడ కత్తిరించండి

1. ఒకరికొకరు ఏమైనా కావచ్చు.
2. నేనేం పెళ్ళి చూపులకు రాలేదు.
3. నువ్వు కడిగిన ముత్యానివి.
4. నువ్వు కళాకారుడివా? కమ్యూనిస్టువా?
5. గోలెంలో గుర్రపు స్వారీ చేస్తున్నాం.
6. నే చెడ్డదాన్ని శీలం చెడ్డదాన్ని కాదు.
7. అవసరానికో వంద వాడుకున్నాను.

| ఏ చిత్రం? | ఎవరన్నారు? |
|---|---|
| ............ | ............ |
| ............ | ............ |
| ............ | ............ |
| ............ | ............ |
| ............ | ............ |
| ............ | ............ |
| ............ | ............ |

ఇక్కడ కత్తిరించండి

(నటీనటులు : కృష్ణ, కృష్ణవేణి, కమలహాసన్, గిరిబాబు, చిరంజీవి లక్ష్మి, గుమ్మడి)

(సినిమాలు : బంగారు కానుక, ప్రేమమూర్తులు, ఇంట్లో రామయ్య-వీధిలో కృష్ణయ్య, విప్లవశంఖం, వంశగౌరవం, కృష్ణార్జునులు, ఆకలిరాజ్యం, మల్లె పందిరి, రాగదీపం)

పేరు..............................................

అడ్రసు..............................................

— — — — ఇక్కడ కత్తిరించండి — — — —

Edited and published by T. Chandrasekhar Reddy, on behalf of Deccan Chronicle from 36, Sarojini Devi Road, Secunderabad — 3
Printed at Shilpi Graphics Pvt. Ltd., Secunderabad — 500 003.